సంపుటం 11 సంచిక 81

Regd No 45 Estd:1925

గోలకొండపత్రిక

2-- 4--1958 హైద్రాబాదు బుధవారం

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ.

4 పేజీలు 7 నయాపైసలు

100726

ఎక్స్‌ప్లోరర్‌లను టోకియోలో ఫొటోతీశారట

టోకియో, ఏప్రిల్ 1 అమెరికా స్మిత్ సోనియన్‌సంస్థవారు జపానుకు బహూకరించిన ఒక ప్రత్యేక శక్తికల కెమెరాతో జపాన్ కేంద్ర వాతావరణ పరిశోధకశాఖవారు అమెరికా విడుదలచేసిన ఒకటవ, రెండవ ఎక్స్‌ప్లోరర్ ఉపగ్రహాలను ఫొటోతీసినట్లు ప్రకటింపబడింది రెండో ఉపగ్రహాన్ని స్థానికంగా గతరాత్రి 2019 గంటలకు 1500 మైళ్లఎత్తున ఉన్నప్పుడు టోషియోకు దక్షిణంగాగల సముద్రం మీదనుండి ఫొటో తీశారు ఒకటవ ఉపగ్రహాన్ని అయిదునిముషాలతర్వాత 940 మైళ్లదూరానఫొటో తీశారు, ఇందుకుపయోగించిన కెమెరా 8అడుగులఎత్తున ఒక ఉక్కుచట్రంపై తిరుగుతుంటుంది, 21 నిముషాలపాటు 200 అడుగుల ఫిల్ము యిందుకు వినియోగించబడింది

హామర్షెల్డ్ - ఎలిజబెత్‌రాణి చర్చలు

లండన్, మార్చి 1

బ్రిటిష్‌రాణి ఎలిజబెత్ యీవేళ ఐక్యరాజ్యసమితి కార్యదర్శి ప్రధాని డాగ్ హామర్షెల్డుతో చాలసేపు మాట్లాడింది

మాస్కోలో సోవియట్ నాయకులతో చర్చలు జరిపి హామర్షెల్డు గతవారంలో లండన్ వచ్చాకు విండ్సర్ కాసిల్‌లో నేడు బ్రిటిష్‌రాణి ఎలిజబెత్ ప్రిన్స్ ఫిలిప్‌లు హామర్షెల్డుకు విందుచేశారు. బ్రిటిష్ విదేశాంగ మంత్రి సెల్విన్ లాయిడ్, స్టేట్‌మంత్రి అలెన్ నోబుల్ కూడా విందుకు హాజరయ్యారు బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ కూడా యీరాత్రి హామర్షెల్డు గౌరవార్థం విందు చేశాడు

ఢిల్లీయూనివర్సిటీ పద్ధతిపై వైస్‌ఛాన్సెలర్ ఎన్నికకు ఏర్పాటు

పాక్ వైమానిక శాఖలో విప్లవం

వందలాది మందిని అరెస్టుచేసి కరాచీవద్ద నిర్బంధ కేంద్రంలో ఉంచారట

కలకత్తా, ఏప్రిల్ 1

పాకిస్థాన్ వైమానిక దళానికి సంబంధించిన దాదాపు 200 మంది వైమానికులు అధికారులు అరెస్టుచేయబడి కరాచీకి చాలదగ్గర్లోనేగల ఒక నిర్బంధ కేంద్రంలో బంధింపబడి ఉన్నారని అమృతబజారు పత్రిక పెషావర్ విలేఖరి వ్రాశాడు.

ఈ అరెస్టయిన వైమానికాధికారుల్ని మామూలు విమానశాఖ పోలీసులు కాపలాకాయడం లేదట, వీరిని చాల జాగ్రత్తగా పూర్తిగా సాయుధులయిన సైనిక పోలీసులు కాపలా కాస్తున్నారని అమృత బజారు పత్రిక నేడు ప్రచురించింది.

ఈ అరెస్టయిన వైమానికాధికారులంతాకూడా పాకిస్థాన్ ప్రభుత్వంపై విప్లవం తేవడానికి ప్రయత్నించారనీ దానిని నిర్దాక్షిణ్యంగా అణచివేసే చర్యలోనే యీ అరెస్టులు జరిగాయనీ అవిలేఖరి వ్రాస్తున్నాడు

పాకిస్థాన్ వైమానిక శాఖలో పూర్తిగా పలువురిలో అసంతృప్తి ఏర్పడింది ఈ అసంతృప్తి వ్యాప్తి కాంచి ఛాకలా విమానాశ్రయంలో కొన్నాళ్లక్రితం విప్లవంగా పరిణమించింది తర్వాత యీ విప్లవం పలు విమానాశ్రయాలకు వ్యాపించింది. ఇందులో వందలాదిగా పాల్గొన్నారు వీరంతా అమెరికానుంచే పాకిస్థాన్‌కు ఇవ్వబడిన జెట్ విమానాలను నడపేవారేనట వీరిపై చాల తీవ్రమైన చర్యలుతీసుకున్నారు, కొందర్ని బర్తరఫ్‌చేశారు, చాల మందిని అరెస్టుచేసి నిర్బంధ కేంద్రాలలో ఉంచారు, ఇంకా విచారణసాగలేదు ఈ చర్యలన్నీ పాకిస్థాన్ విమాన శాఖాధికారి అస్ఫరలీఖాన్ సిఫార్సులపై తీసుకోబడ్డాయి.

కొన్ని సౌకర్యాలు ప్రభుత్వంచే ఉపసంహరించుకోబడినందున విమాన శాఖవారు విప్లవం తెచ్చినట్లు ఆ విలేఖరి వ్రాశాడు

శ్రీ హేమంతకుమార బాసు అరెస్టు

పశ్చిమబెంగాల్ అసెంబ్లీఫార్వర్డు బ్లాకు నాయకుడు

కలకత్తా, ఏప్రిల్ 1

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలోని ఫార్వర్డు బ్లాకు గ్రూపు నాయకుడు శ్రీ హేమంతకుమారబాసు యీవేళ తూర్పు కలకత్తాలోని ఫార్యస్యూటికల్ ఫ్యాక్టరీ గేటుముందు పికెటింగ్ జరిపినందున అరెస్టు చేయబడ్డాడు

ఇదే పికెటింగ్ నేరంపై కలకత్తా కార్పొరేటర్లు కూడా కొందరు అరెస్టయ్యారు మొత్తం అరెస్టయినవారు 29 మంది

పూర్తిగా ఒక నెలరోజులలాకౌట్ తర్వాత నేడు తిరిగి ప్రారంభింపబడినప్పుడు విశ్వాసపాత్రులైన వర్కర్లను కూడా లోనికి పోనీయకుండా పలువురు పికెటింగ్ జరిపారు

కంటాకర్లు భవన నిర్మాణ లతై సప్లయి చేసే సామగ్రిపై అమ్మకం పన్ను

వేసే అధికారం రాష్ట్రాలకు లేదని సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

ఏదైనా భవన నిర్మాణంలో ఉపయోగించబడే వస్తుసామగ్రిని అనిర్మాణాన్ని చేపట్టినకంట్రాక్టరు అమ్మినట్లుగా భావిస్తూ అందుపై అమ్మకంపన్ను విధించే హక్కు రాష్ట్ర శాసనసభల అధికారంలో లేని విషయమని నేడు సుప్రీంకోర్టు కాన్‌స్టిట్యూషన్ బెంచి తీర్పునిచ్చింది.

ఈ తీర్పు ప్రకారం మద్రాసు హైకోర్టుతీర్పుపై సుప్రీంకోర్టుకు మద్రాసుప్రభుత్వంపెట్టుకున్న దరఖాస్తుతోసిపుచ్చబడింది మెసర్స్‌గానన్ డంకర్లీ అండ్ కంపెనీ లిమిటెడ్ వారి వస్తుసామగ్రి సప్లయిని గురించి యీకేసు తయారయింది,

విద్యార్థులకు రైళ్లలో తగ్గింపు ఛార్జీలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

స్వల్పాదాయవర్గాలకు చెందిన పిల్లలకు పబ్లిక్ పాఠశాలలలో చదవడానికి యివ్వబడే అర్హతా స్కాలరుషిప్పుల సందర్భంలో చేసే ప్రయాణికులకు తక్కువ ఛార్జీలకు ప్రయాణ సౌకర్యాలు కల్పించడానికి నిర్ణయించబడింది

కేంద్రప్రభుత్వపథకంక్రింద అయిదు మంచి 12 సంవత్సరాల లోపు పిల్లలకు యోగ్యతను బట్టి స్కాలరుషిప్పులు యివ్వబడతాయి. ఈ స్కాలరుషిప్పులకు అభ్యర్థులను నిర్ణయించేముందు మూడు పరీక్షలున్నాయి

తమ తల్లిదండ్రుల యొక్క లేక పోషకుల యొక్క ఆదాయం నెలకు 100 రూపాయలకుగాను తక్కువవుండి వారు యీపరీక్షలకుగాను ప్రయాణం చేయవలసి వుంటే మూడవ తరగతి రైలు ప్రయాణాలకు మాత్రం ఒక ఛార్జీకే నెలరోజు గడువుగల తిరుగుల ప్రయాణపు టిక్కెట్లు యివ్వాలని నిర్ణయించబడింది

రాష్ట్రప్రభుత్వ విద్యాశాఖ డైరెక్టర్లు లేక కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ వద్దనుంచి నిర్ణీత ఫారములలో యివ్వబడిన సర్టిఫికేట్లు దాఖలు చేస్తే యీ సౌకర్యం మంజూరు చేయబడుతుంది ఆ విద్యార్థి యొక్క తల్లిదండ్రులులేక పోషకులకు నెలకు 100 రూపాయలకు ఎక్కువ ఆదాయం రాదనీ, ఆ అభ్యర్థి ప్రయాణపు ఆల వెన్సు యివ్వడంలేదనీ ఆ సర్టిఫికేటులో ధృవపరచబడాలి

8 వ తేదీన కాంగ్రెసుకార్యకలసభలో బక్షీ ప్రసంగం

హైదరాబాద్, ఏప్రిల్ 1

గాంధీభవన్‌లోని ప్రకాశం హాలులో 8వ తేదీ సాయంత్రం కాంగ్రెసు కార్యకర్తల సమావేశం జరుగుతుంది కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమద్ యీసమావేశంలోప్రసంగిస్తారు

2లక్షల పౌన్లతో పాతనౌక కొనుగోలు

అప్పుతీసుకొని ఒక కంపెనీ కొన్నదని లోకసభలో వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

షిప్పింగ్ మంత్రిరాజబహదుర్దూర్ నేడు లోకసభలో శ్రీ వి పి. శుక్ల అడిగిన ప్రశ్నకుజవాబిస్తూ బొంబాయిలో గ్రేట్ ఈస్టరన్ షిప్పింగ్ కంపెనీ ఇటీవల 2 లక్షల పౌన్ల ఖరీదుకు "దుర్గాంబ్రేడర్" అనే సెకండ్‌హాండ్ నౌకను కొన్నదన్నారు. ఈ కంపెనీ లండన్ బ్యాంక్‌నుండి విదేశీ మారకం అప్పును తీసుకొని ఆ మొత్తాన్ని పూర్తిగా చెల్లించి వేసింది

అట్టి నౌకల్ని కొనడానికి సహకరించే ఒక నిధి ఇటీవలనే సంకల్పించబడిందని మంత్రి సంప్లిమెంటరీలకు జవాబిస్తూ తెలియజేశారు ఇది ద్వితీయ పరిణామశీల కాలంలో అమలుకు వస్తుందనీ, దీనికి రు 10 కోట్లవరకూ పెట్టుబడికావాలనీ అన్నారు.

న్యాయ శాఖ కార్యదర్శి

హైద్రాబాద్, ఏప్రిల్ 1

న్యాయశాఖ కార్యదర్శి శ్రీ పెచ్. ఏ అయ్యర్, ఐ. సి ఎస్. సెలవును పొడిగించడానికి ప్రభుత్వం నిర్ణయించినది అందువలన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శిగా శ్రీ డి సూర్యనారాయణస్వామి యిప్పటివలెనే వ్యవహరిస్తారు, డిప్యూటీ సెక్రటరీ పనియుల్లాహుసేనీ న్యాయ శాఖలో డ్రాఫ్ట్సుమన్‌గా నియమించబడినారు

అమెరికా తన ప్రయోగాలు మానుకోదట

రష్యా ప్రకటన ప్రచార ప్రయోజనాన్ని సాధించిందని డల్లెస్; మా ప్రయోగాలింకా పూర్తికాలేదుకదా అని మాక్మిలన్

వాషింగ్టన్, ఏప్రిల్ 1

సర్వజనమారకాలుగా ఉండే అణ్వస్త్రాలను ఉత్పత్తి చేయడం తగ్గించడంగాని లేదానిషేధించడంగాని అదీకాక పోతే ప్రజాబాహుళ్యానికి నష్టకారి కాకుండా ఉండే చిన్నతరహా అణ్వస్త్రాలను రక్షణోద్దేశంతో మాత్రమే తయారు చేసుకోడంగాని అమెరికా విధానమైనట్లు నేడు స్టేట్‌మంత్రి డల్లెస్ తనప్రకటనలో పేర్కొన్నాడు.

నేడు విలేఖరులగోష్ఠిలో ప్రసంగిస్తూ డల్లెస్ ఊరక ప్రచారప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అణ్వస్త్ర ప్రయోగాల్ని ఆపివేయడానికి అమెరికా తలపెట్టడం లేదన్నాడుకూడా పసిఫిక్ భూభాగంలో తాను ప్రయోగించదలుచుకున్న అణ్వస్త్ర పాటవపరీక్షలను నిలువదలుచుకోలేదని కూడా డల్లెస్ స్పష్టంచేశాడు

రష్యా తాను అణ్వస్త్ర ప్రయోగాలను నిలుపు చేస్తానంటూ నిన్న కావించిన ప్రకటనఆలేశానికి ప్రచార సాధనంగా ఉపయోగపడింది, అంతే అని డల్లెస్ అభిప్రాయపడ్డాడు.

మాక్మిలన్ ప్రకటన

ఈవేళ కామన్స్ సభలో బ్రిటిష్ ప్రధాని హెరాల్డు మాక్మిలన్ ఒక ప్రకటనచేస్తూ బ్రిటిష్ అణ్వస్త్ర ప్రయోగాలు ఇంకా ముగియ లేదన్నాడు సోవియటు ప్రకటనయొక్క ప్రతిఅధికారికంగా తమకు చేరలేదని కూడా ఆయన కొన్నిప్రశ్నలకు జవాబిచ్చారు

అయినా ఆండ్రి గ్రోమికో నిన్న కావించిన ప్రకటనను బ్రిటన్ చాల జాగ్రత్తగా పరిశీలిస్తున్నదని ఆయన తెలిపాడు ఏమైనా నిర్ణయం తీసుకోవాలంటే బ్రిటన్ తన స్నేహ రాజ్యాలతో సమాలోచించవలసి ఉంటుందని అతడన్నాడు

కాని రష్యాలో పాటవ ప్రయోగాలన్నీ పూర్తిఅయిన తర్వాత, బ్రిటన్‌లో ఇంకా పూర్తి కాని పరిస్థితిలోను, అమెరికా కొత్తప్రయోగాల్ని గురించి ప్రకటించిన సందర్భంలోను రష్యా ప్రకటన వెలువడిందని మాక్మిలన్ అన్నాడు అసలు యీ అణ్వస్త్రాల వ్యవహారంలో ఒక పరిశీలక కమిటీని వేయాలని పాశ్చాత్య రాజ్యాలు గత జులైలో సూచించాయి, ఆ సూచన యీనాటికి వర్తిస్తుందని అతడు పేర్కొన్నాడు

జరుగనున్న శిఖరాగ్ర సమావేశంలో రష్యా ప్రతిపాదన దృష్ట్యా మొత్తం సమస్య ఒకపరిష్కారానికై ఆలోచింపబడవచ్చునని మాక్మిలన్ భావించాడు

అగ్ర పాశ్చాత్య రాజ్యత్రయం శిఖరాగ్ర చర్చలు, అంతకుముందు జరిగే విదేశాంగ మంత్రుల చర్చలకు ప్రాతిపదికగా రాయబార స్థాయి చర్చలు ఏప్రిల్ మూడో వారంలో మాస్కోలో జరుగవచ్చునని సూచించి ఉన్నారు (యు పి ఐ)

ఉస్మానియా ఛాన్సెలర్‌గా గవర్నర్, ప్రో ఛాన్సెలర్‌గా ముఖ్యమంత్రి

వైస్ ఛాన్సెలర్, సెనేట్, అకడమిక్ కౌన్సిళ్ల సభ్యుల పదవీకాలం ఐదేళ్లుగా ఏర్పాటు బిల్లు ప్రకటన

హైద్రాబాదు, ఏప్రిల్ 1

పురాతనమైన ఉస్మానియా యూనివర్సిటీ ఛార్టరును యీనాటి అవసరాలకు అనుగుణంగా మార్చుతూ తయారుచేయబడిన బిల్లు ఒకటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే మార్చి 31 నాటి అసాధారణ గజెటులో ప్రకటించబడింది. ఈబిల్లు ప్రకారం వైస్‌ఛాన్సెలర్ ఎన్నిక ఢిల్లీ యూనివర్సిటీలో అమల్లో ఉన్న పద్ధతిలో ఉంటుంది. అంటే కనీసం ముగ్గురికి తక్కువ కాకుండా ఉండే ఒక పట్టికనుండి ఛాన్సెలర్, తన వైస్‌ఛాన్సెలర్‌ను ఎన్నుకుంటారు,

యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ పదవికి సూచించబడే మూడుపేర్లను ముగ్గురు సభ్యులుగల ఒక కమిటీ ప్రతిపాదిస్తుంది. ఈకమిటీలో ఒకరుఛాన్సెలర్‌గా నామినేట్ చేయబడిన వారుంటారు. మరో ఇద్దరు యూనివర్సిటీకిగాని కాలేజీకిగాని ఏ పరిగణిత సంస్థకు గాని సంబంధించకుండా ఉన్నవారయి ఉంటారు వీరిని యూనివర్సిటీ సిండికేట్ నామినేట్ చేస్తుంది.

ఉస్మానియా యూనివర్సిటీ ఛాన్సెలర్‌గా గవర్నరు, ప్రో॥ ఛాన్సలర్‌గా ముఖ్యమంత్రి ఉండాలని యీబిల్లులో ప్రతిపాదించ బడింది

ఉస్మానియా ఛార్టరు మార్పునకు సంబంధించిన ఇతర ప్రధానాంశాలు ఇవి

సెనేట్‌లో సంఖ్య విస్తరింపబడుతుంది, విద్యా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సెనేట్‌లో శాసన సభ్యులకు షెడ్యూల్డు తరగతులకు షెడ్యూల్డు ట్రయిబులకు, స్థానిక సంస్థలకు యితర వర్గాలకు ప్రాతినిధ్యం లభించేట్లు చూడబడుతుంది, అలాగే విద్యా ప్రయోజనాల దృష్ట్యా అధిక ప్రాతినిధ్యం కల్పించేట్లుగా సిండికేటు, అకడమిక్ కౌన్సిళ్ళు కూడా పునర్నిర్మింపబడుతాయి.

వైస్ ఛాన్సెలర్, సెనేటుసభ్యులు, అకడమిక్ కౌన్సిల్ సభ్యులు ఐదేళ్ళ పాటు ఆ పదవులలో ఉంటారు

కీడర్ల స్థాయిలోను లేదా అంతకు మించిన స్థాయిలోను ఉండవలసిన అధ్యాపకుల నియామకాన్ని సిఫారసు చేసే సెలెక్షన్ కమిటీ ఏర్పాటుకు అవకాశం కల్పించడిందింది,

పదాధికారి యూనివర్సిటీ అకౌంట్లను పరిశీలించేందుకు బడ్జెటు అంచనాలను పరిశీలించేందుకు, యూనివర్సిటీ ఆర్థిక పరిస్థితులను సమీక్షించేందుకు ఆర్థిక పటిష్ఠతను అభివృద్ధిపరిచేనిమిత్తం అన్ని విషయాలలో సిండికేటుకు సిఫారసులు చేసేందుకు ఒక ఆర్థిక కమిటీ ఏర్పాటు కూడా తలపెట్టబడింది

(యు పి ఐ)

తిరిగిఅతవుర్‌రహమాన్ ఖాన్‌మంత్రివర్గప్రమాణ స్వీకారం

తూర్పు పాకిస్తాన్ రాజకీయ పరిణామాలు

ఢాకా, ఏప్రిల్ 1

అతవుర్ రహమాన్‌ఖాన్ ముఖ్యమంత్రిగా పదిమంది మంత్రులుగల తూర్పు పాకిస్తాన్ నూతన ప్రభుత్వం యీవేళ ప్రమాణం స్వీకారం కావించింది మునుపటి తన మంత్రివర్గంలోని వారందరినీ రహమాన్‌ఖాన్ తిరిగి స్వీకరించాడు

నిన్ననే అతవుర్ రహమాన్‌ఖాన్ బర్తరఫ్ అయినట్లు పాఠకులెరిగినదే. తిరిగి నేడాతడు ముఖ్యమంత్రిగానియమింపబడ్డాడు. (వివరాలు రెండో పేజీలో) ఈతడు తన మంత్రివర్గంపై విశ్వాసం ప్రకటించవలసిందిగా అసెంబ్లీని అభ్యర్థించనున్నాడనితెలుస్తున్నది

వేపనపల్లి హోసూరులపై మనహక్కు

గట్టిగా వాదించాలని శ్రీ కళాకు విజ్ఞప్తి

హైద్రాబాద్, ఏప్రిల్ 1

అఖిల ఆంధ్రప్రదేశ్ సరిహద్దు సంఘం రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుకు సమర్పించిన ఒక మెమోరాండంలో ఈసారి మద్రాసు ప్రభుత్వంతో సరిహద్దు సమస్యపై చర్చలు జరిపినప్పుడు వేపనపల్లి,హోసూరులపై గట్టిగా వాదించవలసిందని కోరింది ఆంధ్రప్రదేశ్, మద్రాసు ప్రభుత్వాల మధ్య ఈ విషయమై ప్రత్యక్ష రాయబారాలను ఆహ్వానిస్తూ పటంలోని 10 17 నంబర్లుగల గ్రామాలు, హోసూరుతాలూకా ఆంధ్రప్రదేశ్‌కు వచ్చేటట్లుచేసి పటాస్కార్ చేసిన లోపాన్ని సవరించ వలసిందిగా మంత్రి కోరబడినారు.

ఆంధ్రప్రదేశ్‌లో వేదాధ్యయన పాఠశాల

కేంద్ర తోడ్పాటుతో వచ్చే విద్యాసంవత్సరంనుండి స్థాపన

హైద్రాబాద్, ఏప్రిల్ 1

సంస్కృత విద్యా కౌన్సిల్ వారు ఈసంవత్సరం జూన్‌లో ఆంధ్రప్రదేశ్‌నందు వేద పాఠశాల నొకటి ఏర్పరుస్తారు వేదముల సరియైన ఉచ్చారణ బోధన నేర్పబడే ఈ పాఠశాలకు భారత ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని చేస్తుంది

సంస్కృత విద్యాకౌన్సిల్ ప్రధాన కార్యదర్శి సౌందరరాజన్ ఈ విషయాన్ని వెల్లడిచేస్తూ ఈపాఠశాలకు అయ్యేవ్యయం ఏడాదికి రు 80 వేలు భారత ప్రభుత్వం భరింపవగలదని తెలిపారు. పవిత్ర గోదావరి నది ఒడ్డున ధర్మపురిలో కాని లేక మరేఇతర స్థలమందున కాని ఈపాఠశాల నెలకొల్పబడుతుంది రుగ్వేదము, శుక్ల యజుర్వేదము, కృష్ణ యజుర్వేదము, సామవేదము, అథర్వణ వేదములకై ప్రతి సంవత్సరం ఒక్కొక్కదానికి పదిమంది చొప్పున విద్యార్థులు పదిమంది 12 సంవత్సరముల లోపువారు సెలక్టు చేసుకొనబడుతారు. ఇందు సగంమంది ఉత్తర భారతంనుండి మిగతా సగము దక్షిణ భారతంనుండి తీసుకొన బడగలరు ఉత్తరభారతంలో పూర్తిగా వేదప్రచారం సాంప్రదాయం తగ్గిపోయినది విద్యార్థులు పదిసంవత్సరాలు పాఠశాలలో శిక్షణను పొందాలి వారికి ఈకాలంలో వేదములసరియైన ఉచ్చారణ సంస్కృత భాష వ్యాకరణం మున్నగునవి బోధింప బడుతవి- పాఠశాలలో ఒక్కొక్క వేదంలోనిష్ణాతులైన అయిదుగురు ఆచార్యులు నియమింపబడుతారు

నెలకు విద్యార్థికి రు 50 చొప్పున ఇవ్వబడే గ్రాంటులో రు 17 విద్యార్థి భోజన గృహ వసతికి రు 18 ఉపాధ్యాయుని వేతనమునకు మిగతా రు 20 విద్యార్థి స్టయ్‌పెండ్‌గాను ప్రత్యేకింపబడుతుంది విద్యార్థికి నెలకు ఇవ్వబడే రు 20 స్టయిపెండ్ ఎప్పటిదప్పుడు చెల్లింపబడక బ్యాంకులో ఉంచబడి ఈ వేళ్ళకోర్సు పూర్తి చేయబడిన తర్వాత ఒకేతడవ చెల్లింపబడుతుంది ఈ విధంగా ఇచ్చుటకు గల కారణం వేదశాస్త్ర అధ్యయనంచేసిన తర్వాత ముందు జీవితంలో వారికి తగిన ప్రోత్సాహముండుటకు మాత్రమే

బందరు బెంచి కోర్టు రద్దు

హైద్రాబాద్, ఏప్రిల్ 1

బందరులోవున్న రెండవ తరగతి బెంచి కోర్టు రద్దు చేయబడిన కారణంగా, దాని ఆధిపత్యం క్రిందగల ప్రాంతంపై దిగువ వ్యక్తుల కివ్వబడిన ప్రత్యేక మేజిస్ట్రేటు అధికారాలు ఉపసంహరించబడినవి -

శ్రీయుతులు సి వేదనాయకం, మాజేటి సుబ్బారావు, డి పూర్ణచంద్రరావు, ఎం సివరంగరాధారావు, కె శ్రీనివాసరావు, శ్రీమతి పెనుమర్తి మాణిక్యమాంబ, శ్రీ వై సీతారామస్వామి నాయుడు

హకీంపేటలో వైమానిక ప్రదర్శనలు

భారత విమానదళ రజతోత్సవాల సందర్భంగా

హైద్రాబాద్, ఏప్రిల్ 1

హైద్రాబాద్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌చే హకీంపేట విమానాశ్రయములో నేటి ఉదయం భారత వైమానిక దళ రజతోత్సవం జరుపుకొనబడినది ఈ సందర్భంలో జరుపబడిన వైమానిక విన్యాస కార్యక్రమాలు దాదాపు 80 వేల మంది తిలకించారు రాష్ట్ర గవర్నర్ భీమసేన్‌సచార్ ఈ కార్యక్రమాలకు ప్రారంభోత్సవము చేశారు విమాన ప్రదర్శన గూడా ఏర్పాటు చేయబడినది

హైద్రాబాద్ ఎయిర్‌ఫోర్స్‌స్టేషన్ కమాండర్ గ్రూప్‌కెప్టెన్ అశ్వాగామ్ గవర్నర్‌నుఆహ్వానించారు గవర్నర్ జాతీయ వందన స్వీకారాన్ని చేశారు

నేటి విమాన ప్రదర్శనలో తొలుత నాలుగు విభిన్నమైన జెట్ సైనర్ ఎయిర్ క్రాఫ్టులు పాల్గొన్నవి భారత దేశములో నిర్మించబడిన బేసిక్ ట్రెయినర్ తర్వాత భిన్నమైన వైమానిక ప్రదర్శనరీతుల చూపినది. ఇంగ్లీష్ ఎలక్ట్రిక్ కెనబరా విమానం నలుబది నిముషాలలో నాలుగువందల మైళ్ళ ప్రయాణించి వచ్చినది. ఇది బాంబుల పడవేయడాన్ని అద్భుతంగా ప్రదర్శించినది

ఈ కార్యక్రమాల చివర ఇరువది పాఠశాలలనుండి ఎన్నుకొనబడిన 200 మంది విద్యార్థులు విమానాలలో ఎక్కించబడి కొద్దిసేపు వారికి గాలిలో ఎగిరే అనుభవం ఇవ్వించబడినది తర్వాత అతిథులకు అల్పాహారవిందు చేయబడినది

తూర్పు పాకిస్థాన్ గవర్నర్‌గిరి

కరాచి, ఏప్రిల్ 1

స్విట్జర్లాండ్‌లోని పాకిస్థాన్ రాయబారి ఎమ్ ఎ మల్లిక్ పిలిపించబడి తూర్పుపాకిస్థాన్ గవర్నర్‌గా ఫజలుల్ హక్ స్థానే నియమింపబడగలరని అధికారికంగా తెలుపబడుచున్నది

న్యాయ కార్య నిర్వాహక విభాగాల విభజన

నేటినుండి తూర్పుగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో అమలు

హైద్రాబాద్, ఏప్రిల్ 1

ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో కూడా న్యాయ విభాగాన్ని కార్య నిర్వహణ విభాగంనుండి నేడు విడదీయడంతో మొత్తం రాష్ట్రం అంతటికీ ఒకే పథకం అమలు జరిపినట్లవుతున్నది.

కృష్ణా జిల్లాల్లో జిల్లా అధికార కేంద్రమైన మచిలీపట్నంలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి న్యాయ కార్య నిర్వాహక విభాగాల విభజనకు ప్రారంభోత్సవం చేశారు అలాగే న్యాయ మంత్రి శ్రీ గ్రంధి వెంకటరెడ్డి నాయుడు, శాశ్వాలిక ఛీఫ్ జస్టిస్ శ్రీ పి చంద్రారెడ్డి వరుసగా తూర్పు గోదావరి, గుంటూరు జిల్లాల్లో యీ విభజన కార్యక్రమానికి ప్రారంభోత్సవం జరిపారు

ఈ పథకం మొదట సంయుక్త మద్రాసు రాష్ట్ర ప్రభుత్వంచే 1951లో రెండు జిల్లాల్లో ప్రవేశపెట్టబడింది, తరువాత మరో ఆరు జిల్లాలకు విస్తరించబడింది.

తెలంగాణాలో అయితేయీ పద్ధతి 1921 లో నిజాం ప్రభుత్వంచేతనే ప్రవేశపెట్టబడింది

(యు పి ఐ)

జె. సి. బోస్ పి. సి. రేల జీవితాలపై డాక్యుమెంటరీలు

ఈయేడు ప్రభుత్వం నిర్మిస్తుందట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

ఇద్దరు భారతీయ ప్రసిద్ధశాస్త్రవేత్తలు డా॥ జగదీశ్‌చంద్రబోస్, ఆచార్య పి సి రేల జీవితాలను వారి పరిశోధనా కృషిని వివరించే రెండు డాక్యుమెంటరీ చిత్రాల్ని యీ యేడాది కేంద్రప్రభుత్వ సమాచార శాఖ ఫిల్మ్‌శాఖవారు నిర్మిస్తారు

నిన్న జరిగిన అంతర్ మంత్రివర్గ సమావేశంలో 1958-59 సంవత్సరములో డాక్యుమెంటరీల నిర్మాణానికి 30 కొత్త విషయాలు సూచించబడ్డాయి ఈ యేడాది 18 విద్యా విజ్ఞానాత్మక ప్రబోధచిత్రాలు కూడా నిర్మించబడగలవట

ప్రజలమీద ప్రభావాన్ని వేయలేని ఫిల్ముల తీసి లాభంఉండదనీ డాక్యుమెంటరీల్ని చాల జాగ్రత్తగా స్క్రిప్టు తయారుచేసుకొని తీయాలనీ విదేశీ ద్రవ్యమారక స్థితి క్లిష్టంగా ఉన్నందున డాక్యుమెంటరీల నిర్మాణానికి ముడిఫిల్ము పరిమితంగా ఉండనీ పంచరంగుల చిత్రాలు తయారు చేసేందుకు మనదేశంలో అవకాశాలు ప్రస్తుతం లేవనీ సమాచార శాఖ కార్యదర్శి శ్రీ రాంధ్యానీయీనమావేశంలోచెప్పారు

విదేశీద్రవ్యం సంపాదించేందుకు భారతీయ ఫిల్ములు

శ్రీమతి కామినీ కౌశల్ అభిప్రాయం

బొంబాయి, ఏప్రిల్ 1

ప్రఖ్యాత చలనచిత్ర తార శ్రీమతి కామినీ కౌశల్ నేడు బొంబాయి రోటరియన్లసమావేశంలోపాల్గొంటూ భారతదేశంలో తయ్యారయ్యే ఫిల్ముల ద్వారా విదేశీద్రవ్యం సంపాదించవచ్చునని దానితో భారతీయ దృక్పథ ప్రచారంకూడా జరుగుతుందనీ అభిప్రాయం వెల్లడించింది మన చలనచిత్రాలు మధ్యప్రాచ్యం, ఆగ్నేయాసియా, తూర్పు ఐరోపా దేశాల్లో ఎక్కువ ప్రచారానికి వచ్చాయనికూడా కామినీ కౌశల్ పేర్కొన్నది

రైల్వేమాజీ స్టేషను మాస్టర్ నిరశన వ్రతం

హైద్రాబాద్, ఏప్రిల్ 1

ఒక మాజీ స్టేషన్ మాస్టర్ (వయస్సు 58) శ్రీ మంగపతిరావు మార్చి 80 నుండి నిరశనవ్రతం ప్రారంభించాడు తనను తప్పుడు పద్ధతులపై డిస్మిస్‌చేశారనీ అప్పీళ్లు మెమోరియళ్లు సరిగా చూడబడలేదనీ ఆయనభావించి యీ నిరశనవ్రతం ప్రారంభించాడు. (ఎ ఎన్ ఎస్)

బొంబాయికి బక్షీఆగమనం

బొంబాయి, ఏప్రిల్ 1

జమ్మూ- కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహ్మద్ ఏప్రిల్ 6వ తేదీ ఆదివారంనాడు బొంబాయికి ఢిల్లీ నుండి వస్తారు అదే సాయంత్రం ఆయన స్థానిక కాశ్మీర్ కమిటీ ఏర్పాటుచేసే సమావేశములో పాల్గొంటారు

మరునాడాయన హైదరాబాదుకు వెళుతారు తిరిగి 9న ఆయన బొంబాయివస్తి 12వ తేదీ వరకూ ఉంటారు

ది ఉస్మాన్‌షాహి మిల్స్ లిమిటెడ్

1956 కంపెనీల చట్టము యొక్క 412 (2) సెక్షను ననుసరించి సభ్యులకు నోటీసు

1957 జనవరి 15 తేదీ నుండి కంపెనీయొక్క ఆపరేటింగ్ డైరెక్టరుగా శ్రీ కుమార్ ఎస్ త్యాజ్జి నియామకమునకు అనుమతికొఱకు పై కంపెనీల చట్టము యొక్క 269 సెక్షను ప్రకారము కేంద్రప్రభుత్వమునకు దరఖాస్తు పంపబడుచున్నదని పై కంపెనీ సభ్యులకు తెలియజేయనైనది

ఇ. జి. తారాపూరి
సెక్రటరి

తే॥ 31-3-1958.

ఆయింటుమెంటు - లోషను

తామర ఎగ్జిమా, గజ్జి, మొదలైన తదితర చర్మ వ్యాధులకు గత 20 ఏండ్ల నుండి ప్రఖ్యాతి గాంచిన అమోఘమైన చికిత్స తయారు చేసినది.

జోన్ కెమికల్ కంపెనీ

బొంబాయి-4

1958-59 సం॥ మీ అదృష్టము

మీ అడ్రసు గల పోస్టుకార్డులో ఒక పుష్పము పేరు వ్రాసి పంపించండి రు 1/4/- అధికముగా పంపినయెడల 12 మాసములలో జరుగు పూర్తి వివరములు వ్యాపారములో లాభనష్టములు సర్వీసులో మార్పులు ఉన్నతపదవి, పుట్టుక వివాహము సంతోష ప్రద మైన విషయములు మీ రాసులవల్ల కలుగు దోషములకు సూచనలు మున్నగు వివరములు తెలుపబడును ఒక పర్యాయము చూచిన మీకే తెలియును

MAHAMUNI JYOTISH ASHRAM
(G P H) Faridabad PB



విళంబి సం॥ చైత్ర శు॥ త్రియోదశి సా 4-45 పూర్వ రా 7-30 ఉ శే వ 6-43 వరకు రా. వ 1-49 మొ, 9-18 వరకు. (శాలివాహన శకము, 12-1-1880) 1958 ఏప్రిల్ 2 బుధవారము

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 ఏప్రిల్ 2 బుధవారము

జీవితము

"బుద్ధభగవానుడు మానవ జీవితమును దుఃఖమయమని చెప్పియుండెను అది సత్యమే. కాని నేను జీవితమును ఆత్మపరముగా చూచుచు, జీవితము సుఖమయమని చెప్పుచున్నాను"

—వినోబా.

ఆంధ్ర ప్రదేశ్‌లో పశు వైద్యము

ఆంధ్ర ప్రదేశ్‌లో పశు వైద్య సౌకర్యాలు చాల తక్కువ. వ్యవసాయము ప్రధాన వృత్తిగా గలిగిన యీ రాష్ట్రానికి ఇది యొక పెద్ద లోటు. పశుసంపద వ్యవసాయానికి ప్రాణాధారము. సక్రమముగా పశు పోషణ జరుగకపోయిన చో వ్యవసాయానికి పెద్ద దెబ్బ తగులగలదు. అందుచేత యీ విషయమై ప్రత్యేక శ్రద్ధవహించుట అత్యంత అవసరము ఆంధ్ర ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలు ఉత్తమ పశుసంపదకు ప్రఖ్యాతి గాంచినవి. కాని కొంతకాలము నుండి యీ ప్రాంతాలలోగూడ పశుసంపద పద్ధతి జాగుగాలేదని తెలియుచున్నది పుష్టికరమైన మేలిరకపు పశువులను పోషించి, అభివృద్ధిచేయుట మిక్కిలి ప్రధానమైన కర్తవ్యము

ఈ మధ్య ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో రాష్ట్రములోని పశు వైద్య సౌకర్యాలను గురించి ప్రశ్నోత్తరాలు జరిగినవి. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రియైన శ్రీ తిమ్మారెడ్డిగారు యీ సందర్భమున ప్రశ్నలకు సమాధానము యిచ్చుచు రాష్ట్రములో పశు వైద్యుల కొరత కలదనియు, కొన్ని పశువైద్యశాలలలో తగిన యోగ్యత కలిగిన వైద్యులు లేరనియు సమాధానము యిచ్చినారు. తాత్కాలికముగా పశు వైద్యశాఖ ఇన్స్పెక్టరును పశు వైద్యులుగా నియమించుట జరిగినదనియు యీ సందర్భమున శ్రీ తిమ్మారెడ్డిగారు తెలిపినారు.

ఈ సందర్భమున కొన్ని సంగతులు ప్రత్యేకముగా గమనించదగియున్నవి. అసలు మన రాష్ట్రములో పశు వైద్యశాలలే చాల తక్కువ ఈ స్వల్ప సంఖ్యగల వైద్యశాలల్లోగూడ తగిన నిపుణులు లేకపోయినచో పరిస్థితి యెంత అసంతృప్తికరముగా నుండగలదో వివరించి చెప్పవలసిన అవసరములేదు. తెలంగాణములో యీ కొరత మరింత యెక్కువగా నున్నది. పల్లెటూళ్ళలో పశువులకు రోగాలు వచ్చినప్పుడు సకాలములో సరియైన వైద్య సహాయము లభించకపోవుట వలన పశు మరణాలు అధిక సంఖ్యలో జరుగుట అందరికిని తెలిసినసంగతియే. ప్రతి సంవత్సరము యేదోయొకరోట యీ రోగాలు సంభవించుచునే యున్నవి. సరియైన రోడ్డు సౌకర్యాలు లేకపోవుటవలన తెలంగాణ ప్రాంతమున పల్లెటూళ్లకు తక్షణ చికిత్సాసౌకర్యము లభించకపోవుటగూడ జరుగుచున్నది ఈ విధముగా రోగాల వలన పశువుల మరణాలు వ్యవసాయవృత్తికి గొప్ప హానిని కలిగించి, రైతుకు ఆర్థికముగా అపారమైన నష్టము కలిగించుట జరుగుచున్నది. మొత్తముమీద ఇది చాల ముఖ్యమైన సమస్య. దేశాభివృద్ధికి చాల ప్రధానమైన సమస్య. అందుచేత యీ విషయమై ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధ వహించుట మిక్కిలి అవసరము.

పశువైద్యమును అభ్యసించుటకు మన రాష్ట్రములో అవసరానికి అనుగుణమైన అవకాశాలు లేవు. ఉన్న రెండు కళాశాలలుగూడ కొన్ని సంవత్సరాల క్రిందనే స్థాపితమైనవి. అందుచేత యీ కళాశాలల నుండి డిగ్రీలు తీసికొనిన పశువైద్య పట్టభద్రుల సంఖ్యగూడ స్వల్పమేనని చెప్పవచ్చును ఈ సత్యమును శాసనసభలో శ్రీ తిమ్మారెడ్డిగారు వెల్లడిచేసియున్నారు. పశువైద్య అభ్యాసమునకు అవకాశాలను యెక్కువ గావించుటను గూర్చి కూడ రాష్ట్ర ప్రభుత్వము ఆలోచించవలసి యున్నది. వ్యవసాయ మంత్రిగారు తమ సమాధానములో సత్వర భవిష్యత్తునందు ఆంధ్ర ప్రదేశ్‌లో ఇంకొక పశువైద్య కళాశాలను స్థాపించు అవకాశాలు లేవని తెలిపినారు. మొత్తముమీద ప్రస్తుతముఉన్న అవకాశాలను పూర్తిగా వినియోగించుకొని, పశువులు ప్రతిసంవత్సరము అధికసంఖ్యలో రోగాలవలన మరణించు ఉపద్రవమును తప్పించుటను గూర్చి ప్రత్యేక శ్రద్ధను వహించుట ముఖ్యాతి ముఖ్యము

—

కొండ ప్రదేశాలలో విశ్రాంతిఖర్చు తగ్గింపు

లక్నో, ఏప్రిల్ 1

ఈ వేసవి కాలంలో కొండ ప్రాంతాలకు వెళ్ళేవారికి అయ్యే ఖర్చును తగ్గించివేయాలని యు పి మంత్రివర్గం నిర్ణయించినది. గత సంవత్సరం దీనికి రు. 2,42,000 ఖర్చు కాగా ఈ ఏడు రు 1 లక్ష మాత్రమే ఖర్చు చేయడానికి నిర్ణయించబడింది

—

గుంటూరు జనపనార మిల్లు కార్మికుల సమ్మె విరమణ

గుంటూరు, ఏప్రిల్ 1

గుంటూరు జనపనార మిల్లుల్లోని 1800 మంది కార్మికులు గత ఐదు దినాలుగా సాగిస్తున్న సమ్మెను నిన్న విరమించారు కార్మికశాఖజోక్యము వల్ల వర్కర్లు, మేనేజిమెంటు మధ్య డిమాండ్లను గురించిన ఒప్పందం జరిగింది

తెలంగాణా ప్రాంత విద్యావసరాలు

పరిశీలనకు ముఖ్యమంత్రి, విద్యామంత్రి హామీ

హైద్రాబాద్, ఏప్రిల్ 1

తెలంగాణా ప్రాంతీయ కమిటి ఏర్పాటు చేసిన ఉపసంఘం ముఖ్యమంత్రిని, విద్యామంత్రిని కలిసి విద్యా విషయకంగా తెలంగాణా ప్రాంత తక్షణ అవసరముల వివరించినది ఈ ఉపసంఘంలో పి. వి నరసింహారావు ఎస్. రామచంద్రారెడ్డి కొండా లక్ష్మణ్ వాసుదేవ నాయక్ కె ఎస్. నారాయణ, పి వి రాజేశ్వరరావు కలరు

ప్రభుత్వం వీరు తెలిపిన అంశాల పరిశీలింప గలదని మంత్రులు హామీ ఇచ్చారు

తెలంగాణాలోని కొన్ని కళాశాలకు బ్లాక్ గ్రాంటులు ఇచ్చే విషయం సుముఖంగా పరిశీలింపబడగలదని ఆయా జిల్లాబోర్డులు కళాశాలకు ఇచ్చిన గ్రాంట్ల ప్రభుత్వం ఆమోదించినదని చెప్పబడుచున్నది

ఉపాధ్యాయులకు వేసవి కాలపు వేతనమును అడ్వాన్సుగా ఇవ్వడం ఈ సంవత్సరం వరకు స్పెషల్ కేసుగా ఆమోదింప బడినది రెండు సంవత్సరాలు లేనిక్ శిక్షణను పొందే ఉపాధ్యాయులకు డి ఏ ఇచ్చు విషయం గూడా అనుకూలంగానే పరిశీలింపబడినది.

ఆంధ్ర-తెలంగాణా ప్రాంత ఉపాధ్యాయుల వేతనాల ఏకీకరణ విషయం ఇంకా పరిశీలింప బడుచున్నది

—

ఆయుర్వేద పరిశోధన సమితి

తెలంగాణా ఆయుర్వేద మండలి కార్యాలయముల ప్రారంభోత్సవం

హైద్రాబాద్, ఏప్రిల్ 1

ది 30-3-58 ఆదివారము సాయంత్రము గం॥ 4-00 కు కాచిగూడలో సుప్రసిద్ధ ఆయుర్వేద వైద్యులు వైద్య పితామహ, భిషక్ శిరోమణి శ్రీ హకీం రామకృష్ణయ్యగారి "ధన్వంతరి విలాస్" యందు "ఆంధ్ర ప్రదేశ్ ఆయుర్వేద పరిశోధనసమితి" మరియు "తెలంగాణఆయుర్వేదవైద్యమండలి" కార్యాలయముల ప్రారంభోత్సవమును గౌ॥ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుపంతులు (స్పీకరు)గారి అధ్యక్షతలో గౌ॥ శ్రీడి సంజీవయ్యమంత్రి పుంగవులు మరియు కాంగ్రెసు నాయకులు శ్రీ నరోత్తమరెడ్డి ఎమ్ ఎ గారలు గావించిరి సుప్రసిద్ధకాంగ్రెస్ అగ్రనాయకులు, మధ్యప్రదేశ్ మాజీ గవర్నరు శ్రీ డాక్టరు పట్టాభి సీతారామయ్య పంతులుగారు "ఆయుర్వేద పరిశోధన" విషయములో సందేశము యిచ్చిరి సుమారు 60 మంది పెద్దలు, ప్రముఖ వైద్యులు విచ్చేసిరి. అందు ముఖ్యులు డాక్టరునాగన్న, ఎమ్ ఎల్ ఎ డాక్టరు ఎం. విశ్వేశ్వరశాస్త్రి, హెచ్ పి ఐ ఎం స్పెషల్ ఆఫీసరు ఇండియన్ మెడిసిన్ డాక్టరు ఎం మల్లికార్జునరావు హెచ్ పి ఐ ఎం ప్రిన్సిపాలు గవర్నమెంటు ఆయుర్వేద కళాశాల శ్రీ తిరువేంగళాచార్య వైసు ప్రిన్సిపాలు ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల శ్రీ పండిత వరదాచార్య, పండిత వేంకటాచార్య డా॥ సి వి రావు ఎఫ్ ఆర్ సి ఎస్ శ్రీ పురన్‌దాసుజీ మహారాజ్, శ్రీ పండిత పురుషోత్తమదేవ్, పండిత్ గోవర్ధన శర్మ, శ్రీ హరికృష్ణశర్మ, డా॥ సత్యనారాయణ, రాజాబురకన్‌రాయి, రాంజీ రంగారావు, పద్మభూషణ, ఆంధ్ర పితామహ శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులుగారు హాజరు అయిన వారలలో గలరు

భారతదేశపు పశుసంపద

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

భారత దేశంలో 1956 వ సంవత్సరంలో పశువులసంఖ్య 30 కోట్ల 71 లక్షలని అంచనా వేశారు, 1951 లో వాటి సంఖ్య 29 కోట్ల 22 లక్షలు.

అంటే 1956 వ సంవత్సరంతో అంతమైన ఇదేళ్ళలోనూ దేశములో పశుసంపద నూటికి 5 1 వంతులు అంటే సాలీనా నూటికి 1 వంతు చొప్పున పెరిగినందన్నమాట,

వాటిలో ఆవులూ మొదలైన పశువులసంఖ్య 15 కోట్ల 89 లక్షలు. మేకల సంఖ్య 5 కోట్ల 66 లక్షలు, గేదెలూ, దున్నపోతులసంఖ్య 4 కోట్ల 48లక్షలు గొర్రెలసంఖ్య 9 కోట్ల 87 లక్షలు, గుర్రాలసంఖ్య 15 లక్షలు

కోళ్లూ, బాతుల సంఖ్య 9 కోట్ల 74 లక్షలు

దేశంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోనే పశుసంపద చాలా హెచ్చుగా వుంది బొంబాయి, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లకు క్రమంగా ద్వితీయ, తృతీయ చతుర్థ స్థానాలు లభించాయి

1953-54 నుంచి 1955-56 వరకూ భారత దేశపు పశు సంపద" అనే కరపత్రంలో యీ వివరాలుపొందుపరచబడ్డాయి కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖకు చెందిన ఆర్థిక గణాంక విభాగం డైరెక్టరు కార్యాలయం యీ కరపత్రాన్ని ప్రచురించింది

వ్యవసాయంలో 86,548,000 కొయ్య నాగళ్ళు 1,787,0 0 ఇనుపనాగళ్లూ, 10,707,000 బళ్లూ ఉపయోగించబడుతున్నాయనీ, 118·000 ఆయిల్ యింజన్లు, 55,000 ఎలక్ట్రిక్ పంపులూ ఉపయోగించబడుతున్నాయనీకూడా కరపత్రంలో పేర్కొనబడింది.

తూ. పాకిస్తాన్ ముఖ్యమంత్రి సర్కార్ బర్తరఫ్

కొత్త గవర్నర్ హామీదుఅలీచర్య: మళ్ళీ ముఖ్యమంత్రిగా అతవుర్ రహమాన్‌ఖాన్ ప్రమాణ స్వీకారం

ఢాక్కా, ఏప్రిల్ 1

ముఖ్య మంత్రిగా నియమించబడిన 12 గంటలలోగా అబుహుసేన్ సర్కార్‌ను తూర్పుపాకిస్తాన్ కొత్త గవర్నర్ హామీద్‌అలీ నేటి ఉదయం డిస్‌మిస్ చేశారు.

అప్పుడు హామీద్‌అలీ తొలగించబడిన ముఖ్యమంత్రి అతవుర్ రహమాన్ ఖాన్‌ను కొత్తమంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. ముఖ్యమంత్రిగా ఖాన్ ఉదయం 11-30గంటలకు ప్రమాణస్వీకారం చేశారు.

ముఖ్య మంత్రిగా అవుతుర్‌రహమాన్‌ఖాన్ రాష్ట్రశాసనసభా సమావేశాన్ని వాయిదా వేయించమని అప్పటిగవర్నర్ ఫజల్‌హక్‌నుకోరినా అతడువినక ఖాన్ మంత్రివర్గాన్ని రద్దు చేసి ప్రతిపక్షనాయకుడు సర్కార్‌ను పిలిచి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారము చేయించిన విషయం పాఠకులకు విదితమే ఖాన్ ప్రభృతులు విన్నప్తిపై కేంద్రప్రభుత్వం ఫజలుల్‌హక్‌ను బర్తరఫ్ చేసి హామిద్‌అలీని కొత్త గవర్నరుగా నియమించినది సర్కార్‌ను నేడు బర్తరఫ్‌చేయడం వలన హక్ చర్యల్ని కొత్త గవర్నరు విరమించినట్లు భావించబడుతున్నది

3 రాష్ట్రశాసనసభ రంజాన్‌తరువాత సమావేశమై మిగిలిన 9 మాసాలకూ బడ్జెట్‌ను ఆమోదిస్తుందని అసెంబ్లీ కార్యదర్శి చెప్పాడు

(యు పి ఐ)

సికింద్రాబాద్ కోర్టుల మార్పిడి నిలుపుదల

పట్టణ కమ్యూనిస్టుపార్టీ హర్షం

సికింద్రాబాద్, ఏప్రిల్ 1

సికింద్రాబాద్ పట్టణ కమ్యూనిస్టు కమిటీ కోర్టుల తరలింపు విషయంపై ప్రభుత్వప్రకటనను ఆహ్వానించుతూ ఈ దిగువ ప్రకటన చేయుచున్నది సికింద్రాబాద్ మరియు కంటోన్మెంట్ ప్రజల విజ్ఞప్తిని ఆలకించి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గారు మరియు ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్‌గారు, సికింద్రాబాద్‌లోనే క్రిమినల్ మరియు సివిల్ కోర్టులను ఉంచుటకు అంగీకరించినందులకు సికింద్రాబాద్ పట్టణ కమ్యూనిస్టుపార్టీ తనహర్షామోదాన్ని తెలుపుచున్నది.

సికింద్రాబాద్‌లో స్మాల్ కాజ్ కోర్టులను నెలకొల్పడానికి చీఫ్ జస్టిస్ మరియు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు పరచగలరని ఈ కమిటీ విశ్వసించుచున్నది.

—

మొక్కల రక్షణకై క్రిమిసంహారకాలశకటం

హైద్రాబాద్, ఏప్రిల్ 1

మొక్కల రక్షణకై అన్ని హంగులుగల ఒక మోటార్ శకటమునకు వ్యవసాయ మంత్రి పి తిమ్మారెడ్డిచే ప్రారంభోత్సవం చేయబడినది ఈ శకటం సాధారణంగా క్రిమిసంహారకాలను అందచేయుటకు వాటిని ఉపయోగించుటకు ఉపయోగింపబడగలదు ఇది బ్లాక్ ప్రాంతములలో విలేజి లెవల్ వర్కర్లకు రైతులకు సాయం చేయుటకు ఏర్పాటు చేయబడినది.

పి. ఎస్. పి. సోషలిస్టు పార్టీల విలీనీకరణ

పి వి జి రాజు ప్రతిపాదనకు గోరే సమర్థన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

పార్లమెంటులోనూ, రాష్ట్రశాసనసభలలోనూగల ప్రజా సోషలిస్టుపార్టీ, సోషలిస్టు పార్టీలు ఒకే పార్టీగా వ్యవహరించడానికి నిర్ణయించుకొంటే దేశంలో ఉభయ పార్టీల విలీకరణ విషయమై తగిలి చర్యలు తీసుకొనబడినట్లే కాగలదని ప్రముఖ పి ఎస్ పి నాయకుడు శ్రీ ఎన్ జి గోరే, ఎం పి నేడొక ప్రకటనలో పేర్కొన్నారు

సోషలిస్టు నాయకుడు శ్రీ పి వి. జి రాజు, ఎం పి యిటీవల భూపాల్‌లో చేసిన ప్రకటనను ప్రస్తావించి విలీకరణ విషయమై ఆయన వెలిబుచ్చిన అభిప్రాయాల్ని తామూ బలపర్చగలమన్నారు అయితే అట్టి విలీకరణకు ఎట్టి షరతులూ విధించబడరాదన్నారు

సోషలిస్టు ప్రజా సోషలిస్టు వర్గాల కలయిక వలన దేశంలో ప్రజాస్వామ్య సోషలిస్టు శక్తులు బలపడగలవని ఆయనన్నారు.

నెహ్రూ కొంతకాలం విశ్రాంతి తీసుకోవచ్చు

ఇటీవలగా చాల అలసిపోయినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రులకు లేఖ

న్యూఢిల్లీ ఏప్రిల్ 1

భారతప్రధాని నెహ్రూ రాష్ట్ర ముఖ్యమంత్రులకు వ్రాసిన లేఖలో తాను మానసికంగా, శారీరకంగా కొంత అలసటకు గురిఅయినట్లు పేర్కొన్నట్లు తెలుస్తున్నది

తాను రోజూ ఉత్సాహంగా ఎంతో పనిచేస్తున్నా ఈస్థితిలోనిజంగా ఆఉన్నత పదవికి న్యాయం చేస్తున్నానా ? అని ఆశ్చర్య పడుతున్నారట

మౌలానా ఆజాద్ అస్తమయం, మంత్రివర్గంనుండి టి టి కృష్ణమాచారి రాజీనామా నెహ్రూలోని ఉత్సాహాన్ని తొలగించినట్లు భావించబడుతున్నది

మంత్రివర్గం పునర్నిర్మించబడింది హఫీజ్ మహ్మద్ ఇబ్రాహీం, నల్లురు ఉపమంత్రులు, శ్రీ బెజవాడ గోపాలరెడ్డి బుధవారంనాడు ప్రమాణ స్వీకారం చేస్తున్నారు కొద్దివారాలలో వివిధ శాఖల డిమాండ్లు ఆమోదించబడుతాయి

బడ్జెటు ఆమోదించబడిన తరువాత పూర్వ ఆరోగ్యాన్ని తిరిగి పొందడానికై నెహ్రూ కొంతకాలం విశ్రాంతి తీసుకోవచ్చునని తెలుస్తున్నది. (టి ఐ)

కెనడా ఎన్నికలలో ప్రధాని పార్టి అఖండ విజయం

పియర్సన్ నాయకత్వంలోని లిబరల్‌పార్టీ ఘోర పరాజయం: ఓటమి అంగీకారం

ప్రధానికి కెనడా చరిత్రలో ఎన్నడూలేనంత సంఖ్యాబలం

ఒటావా, ఏప్రిల్ 1

కెనడా జనరల్ ఎన్నికలలో నోబిల్ బహుమతి విజేత లెస్టర్ పియర్సన్ నాయకత్వంలోనున్న లిబరల్ పార్టీని పూర్తిగా ఓడించి ప్రధాని డిఫెన్‌బేకర్ నాయకత్వంలో నున్న కన్సర్వేటివ్ పార్టీ అఖండ విజయాన్ని సాధించినది.

ఇంకా తొమ్మిది స్థానాలకు ఫలితాలు రావలసిఉంది. ఇప్పటికి వెలువడిన ఫలితాలనుబట్టి కన్సర్వేటివ్ పార్టికి 204, లిబరల్ పార్టికి 46, సోషలిస్టులకు 8 స్థానాలు లభించినవి

పార్లమెంటు (కామన్సు సభ)లో ఒక పార్టికి 200 కు పైగా స్థానాలు లభించడం కెనడా చరిత్రలో యిదే ప్రథమం

మాజీ విదేశాంగమంత్రి లెస్టర్ పియర్సన్ ఓటమిని అంగీకరిస్తూ తాను చాల ఆశాభంగాన్ని పొందినా అధైర్య పడటంలేదన్నారు భవిష్యత్తులో లిబరల్ పార్టి బలపడగలదన్నారు.

డిఫెన్ బేకర్‌కు అభినందనలు తెలుపుతూ దేశ ప్రయోజనాల కొరకు ఆయన తీసుకొనే అన్ని చర్యల్నీ బలపర్చగలమన్నారు

ఇతర ప్రతిపక్షాలైన సోషలిస్టు పార్టీ, సోషల్ క్రెడిట్ పార్టీలు తీవ్ర పరాజయాన్ని పొందినవి సోషలిస్టు నాయకుడు కోల్డువెల్, క్రెడిట్ నాయకుడు సోలన్‌లోకూడ ఓడిపోయారు సోషలిస్టులకు గత పార్లమెంటులో 25 స్థానాలు ఉండేవి

—

మంచినీటి సరఫరా పథకాలు

రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం గ్రాంట్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

జాతీయ మంచినీటి సరఫరా పారిశుద్ధ్య పథకం క్రింద 1957-58వ సంవత్సరంలో నగర, గ్రామప్రాంతాలలో కార్యక్రమాలను నిర్వహించడానికి వివిధ రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం గ్రాంటులను మంజూరుచేసింది

గ్రామ ప్రాంతాలలో ఈ కార్యక్రమాలకు ఈ క్రింది రాష్ట్రాలకు గ్రాంటులు మంజూరు చేయబడ్డాయి ఆంధ్రప్రదేశ్ 3,50,000 రూపాయలు కేరళ 2,60,854 రూపాయలు, మైసూరు 5,30,380 రూపాయలు, మధ్యప్రదేశ్ 15,76 983 రూపాయలు, పశ్చిమ బెంగాల్ 81,787 రూపాయలు మంజూరు చేయబడుతాయి. మద్రాసు రాష్ట్రంలో నగర మంచినీటి సరఫరా పథకాలకు భారత ప్రభుత్వం 27 లక్షల రూపాయలనుమంజూరుచేసింది

అస్పృశ్యతా నివారణ సభ

హైద్రాబాద్, ఏప్రిల్ 1

హైద్రాబాద్ తూర్పు తాలూకా కొత్తపేట గ్రామంలో ఏప్రిల్ 4వ తేదీ సాయంత్రం 6 గంటలకు అస్పృశ్యతా నివారణకై జిల్లాస్థాయిలో సభజరుగుతుంది

ముఖ్యమంత్రి ఎన్. సంజీవరెడ్డి ఈ సభకు ప్రారంభోత్సవం చేస్తారు సాంఘిక సంక్షేమ కార్మికశాఖల మంత్రి డి సంజీవయ్య అధ్యక్షతవహిస్తారు

—

భూమి పరిమితి నిర్ణయం

త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశం

మద్రాసు, ఏప్రిల్ 1

భూమికమతాల నిర్ణయంలో ఏకీకృత విధానాన్ని రూపొందించే నిమిత్తం త్వరలో రాష్ట్రాల ముఖ్య) మంత్రులు, రెవిన్యూ మంత్రుల సమావేశం జరుగుతుందని నేడిక్కడ తెలిసింది (యు పి ఐ)

నిరుద్యోగలయిన మహిళలకు పనికేంద్రాలు

హైద్రాబాద్ సాంఘిక సేవాసంఘానికి రు. 1 లక్ష ఋణం

హైద్రాబాద్, ఏప్రిల్ 1

నిరుద్యోగులయిన మహిళలకు ఉద్యోగ కల్పనకై సహకార కేంద్రాల ఏర్పరచుటకుగాను భారత సాంఘిక సేవాసంఘం హైద్రాబాదు శాఖకు ప్రభుత్వం లక్ష రూపాయల ఋణాన్ని ఇచ్చుటకు అంగీకరించినది

ప్రభుత్వమునకు కేన్సర్ ఆస్పత్రి నర్సుల క్వార్టర్ల అప్పగిస్తూ భారత సాంఘిక సేవాసంఘ హైద్రాబాదు శాఖ అధ్యక్షులు నవాబ్ మెహదీ నవాజ్ జంగ్ ఈ విషయాన్ని వెల్లడించారు బహుశః ప్రభుత్వం తాను ఇవ్వబోవు అప్పును ఇంకా హెచ్చింపగలదు కూడా అని సూచించారు

ప్రజల సంక్షేమానికై చేయబడే పనులకు ప్రజలు ముందుకువచ్చి ఉదారంగా విరాళాలు ఇవ్వాలని వీరు కోరారు ఈమధ్య ఇంగ్లాండు నుండి డిన్‌పల్లిలోని కుష్టు చికిత్సాలయానికి రు 30వేల గుప్తవిరాళం లభించినదని వెల్లడి చేశారు.

గర్భధారణ జరిగిన 10 రోజులకే గుర్తింపు

చికాగో, ఏప్రిల్ 1

స్త్రీ గర్భవతి అయినదా, శిశువు ఎట్టి యిబ్బందీ లేకుండా జన్మించగలడా? అనే అంశాలను గర్భధారణ జరిగిన 10రోజులకే యిప్పుడు డాక్టర్లు చెప్పగలరని ప్రముఖ అమెరికా వైద్యుడు విక్టర్ జార్జి వీడ్ నేడిక్కడ అన్నారు

గర్భాశయానికి కేన్సర్ వ్యాధి ఉన్న కేసులనుకూడ సులభంగా కనుగొనవచ్చునని వీడ్ అన్నారు.

వీటిని కనుగొనే పద్ధతిని తొలుత ఫ్రాన్సుకు చెందిన డా॥ వౌచెట్ కనుగొన్నారట కాని అప్పట్లో దానిని ఎవరూ అంతగా గుర్తించలేదట.

రష్యా ప్రకటన వలన అమెరికా తన వైఖరిని మార్చుకోదట

అణుప్రయోగాల నిలుపుదలకు యుగోస్లేవియా ప్రభృతిదేశాల హర్షం

మాస్కో, ఏప్రిల్ 1

సుప్రీంసోవియట్ అంతిమసమావేశంలో నిన్న ఉద్రిక్త వాతావరణం తలెత్తినది మాజీప్రధాని బుల్గానిన్‌ను అనేకసంవత్సరాల రాజకీయ జీవితం గడిపిన తరువాత యుద్ధానికి పూర్వం ఉండే బ్యాంక్ అధ్యక్షత పదవికి పంపడం అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించినది

విదేశాంగమంత్రి గ్రోమికోఅణు ఆయుధాల్ని రష్యాని షేధిస్తుందనిచేసిన ప్రకటనను అందరూ ముందే ఊహించారు

ఐక్-డల్లెస్ చర్చలు

వాషింగ్టన్, ఏప్రిల్ 1 అణుప్రయోగాల్ని నిలిపివేయడానికి సోవియట్‌రష్యా నిర్ణయించడం శిఖరాగ్ర చర్చలపై మాస్కోకు యిచ్చేసమాధానంగురించి చర్చించడానికి నిన్న ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్, అమెరికా విదేశాంగమంత్రి డల్లెస్‌తో చర్చలు జరిపారు

యుగోస్లేవియా ప్రశంస

బెల్‌గ్రేడ్, ఏప్రిల్ 1, అణుప్రయోగాల్ని నిలిపివేయడానికి సోవియట్ రష్యానిర్ణయించు కోవడం చివరకు అంతర్జాతీయ అవగాహనానికే నని యుగోస్లేవియా విదేశాంగ శాఖ ప్రతినిధిఅన్నారు అణుఆయుధాలున్న యితర దేశాలు అదేవిధమైన పద్ధతిని అనుసరించాలని ఆయనన్నారు

ఈవిషయమై సామాన్య ఒప్పందం లేకున్నప్పుడు సోవియట్ చర్యలాలు ముఖ్యమైనవని ఒక ప్రతినిధిఅన్నారు

అమెరికా వర్గాలవ్యాఖ్య

వాషింగ్టన్, ఏప్రిల్ 1 అణుప్రయోగాల్ని నిషేధించాలనే రష్యా నిర్ణయం అమెరికావిధానాన్ని మార్చలేదనీ, అనుకొన్న విధంగా అమెరికా తన ప్రయోగాల్ని కొనసాగిస్తుందనీ అమెరికా రాజకీయ వర్గాలు నేడు వ్యాఖ్యానించినవి రష్యాచర్య దానికి గల శాంతి వాంఛను నిదర్శనమే అయితే దానిని చర్యలద్వారాగాని ఐక్యరాజ్యసమితిలోగాని, శిఖరాగ్ర సమావేశములోగాని చూపాలని వర్గాలు పేర్కొన్నవి

రేడియో

హైద్రాబాద్

గురువారం ఏప్రిల్ 3

405.4 మీటర్లు (40 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), 7-00 తె-వా, 7-15 వి. షిర్హసన్ సాహెబ్: నాద స్వరం, 7-45 క. వా; 8-00 అం. వా; 8-15 హిం. వా; 8-30 హిందూస్థానీ సంగీత పాఠం, 8-45 లలిత గాత్రసంగీతం, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 రాగ్ధ్వని (భ), 12-50 మ. వా; 1-00 మహిళా మండలి (మద్రాస్ నుండి కిలే), 1-30 శాస్త్రీయ సంగీతము (భ), 1-50 తె. వా; 2-00 సుగమ్ సంగీత్ (భ), 2-10 ఉ. వా; 2-20 సుగమ్ సంగీత్ (భ), 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ 7-00 తె. వా; 7-15 గ్రామసీమ, 7-30 ప్రసంగము, 7-45 రాగం, తానం, పల్లవి (ఎ. భ), ఎస్. నరసింహులు (మద్రాస్ నుండి కిలే), 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 విరామ సంగీతము (భ), 8-45 క్రొత్త ఉత్తరాలకు జవాబు, 8-50 ప్రకటన పబడును, 9.00 అం. వా; 9-15 ఉ. వా; 9-30 అఖిలభారత రూపక కార్యక్రమము 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం (ఎ-భ), 6-35 ప్రసారతరంగిణి 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 వి. అంకయ్య (ఎ-భ), 7-45 సంగీతశిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 మహిళా మండలి (మద్రాసునుండి కిలే), 1-30 శాస్త్రీయ సంగీత్-వాద్య సంగీతము (భ), 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ప్రసంగము (హైద్రాబాదునుండి కిలే), 7-45 రాగం, తానం, పల్లవి ఎస్. నరసింహులు (మద్రాస్ నుండి కిలే) 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 ఫిల్మ్ గీతాలు (భ), 8-55 విరామవాద్య సంగీతం (భ), 9-00 అం-వా, 9-15 రాగ్ రంగ్-వివిధ భారతి కార్యక్రమం (కిలే), 9-30 అఖిలభారత రూపక కార్యక్రమము. 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హాయిద్రాబాద్ గుమాస్తాల సంఘము

హైద్రాబాద్, ఏప్రిల్ 1

ఈమధ్య సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సంఘ కార్యక్రమములపై చర్చ జరిగిన పిమ్మట హైద్రాబాద్ గుమాస్తా సంఘములో శ్రీ అమెలక్ రాంగారిని కార్యవర్గ సభ్యులుగా తీసుకొని లీగల్ అడ్వైజర్ గానియమించ అంగీకరింప బడినద్వితీయ నియామకాన్ని సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవముగా ఆమోదించి యీ తీర్మానం చేయనైనది.

రెండో తీర్మానములో తేది 6-4-1958 ఆదివారంరోజున ఉదయం 11 గంటలకు సంఘ కార్యాలయము అబిడ్ రోడులో హైద్రాబాద్ గుమాస్తా సంఘము యొక్క సర్వసభ్యబహిరంగ సమావేశం జరుపుటకుగాను తీర్మానం ఆమోదించ బడినది.

అణుప్రయోగాల వలన ఎంపండ్లకు విషఫలితాలు

మానవజాతికి సంభవిస్తాయని జపాన్, అమెరికా శాస్త్రజ్ఞుల హెచ్చరిక

న్యూయార్కు, ఏప్రిల్ 1

అణుప్రయోగాల్ని కొనసాగించడం వలన 15,20 సంవత్సరాలలో మానవజాతికి చాల వినాశం కలుగుతుందని చాలమంది జపానీస్, అమెరికన్ అణుశాస్త్రవేత్తలు హెచ్చరించారు.

టోక్యోలోని ప్రముఖ శాస్త్రవేత్త, కెంజిరోకిమురా ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో 20 సంవత్సరాలలో ఈ అణుప్రయోగాల విషఫలితాలు మానవజాతికి కల్గగలవని జపాన్ శాస్త్రవేత్తలు చాలమంది అంగీకరించారన్నారు.

అమెరికా శాస్త్రవేత్త పాలింగ్ కూడ యిప్పుడు యితర రోగాల వలన చనిపోయేవారి సంఖ్యకు ఐదు రెట్ల మంది అణుప్రయోగాల ఫలితంగా మరణించ గలరని అన్నారు.

నాడిపట్టి వైద్యులు

గుబ్బా బుచ్చయ్యగారి

వెంకటేశంకమీషన్ ఏజంటు:

టెలిఫోన్ నెం. 4941

హైద్రాబాదు, ఏప్రిల్ 1

120-శేర్లు. పల్లా ఒక్కంటికి

దొడ్డబియ్యం	52-8-0 55-8-0
నెంబర్లు కొ॥	57-0-0 60-0-0
సాంబర్లు కొ॥	57-8-0 60-0-0
సాంబర్లు పా॥	68-0-0 72-0-0
నూకలు	32-0-0 41-0-0
వరంగల్ సాంబా॥	72-0-0 75-0-0
కందులు పెద్దవి	40-0-0 42-0-0
కందులు చిన్నవి	40-0-0 42-0-0
మినుములు	50-8-0 52-10-0
పెసలు	37-8-0 38-2-0
శెల్లం	36-0-0 40-0-0
పెసర్లు కొత్తవి	53-0-0 56-8-0
తెల్లజొన్నలు	33-0-0 39-0-0
పచ్చజొన్నలు	34-0-0 34-4-0
మిరపకాయలు	130-0-0 175-0-0
పసుపు	55-0-0 57-0-0
పుల్లిగడ్డ కొ॥	7-0-0 11-0-0
చింతపండు కొ॥	33-0-0 43-0-0
చింతపండు పా॥	20-0-0 25-0-0
నల్ల పులువలు	32-5-0
తెల్ల నువ్వులు	80-0-0 100-0-0
బోధన్ శక్కర	(సం॥13) 108-0-0
పెద్దకందిపప్పు	58-0-0 62-0-0
చిన్నకందిపప్పు	53-0-0 55-0-0
సెనగపప్పు	46-0-0
పెసరపప్పు	73-0-0 77-0-0
మినుపపప్పు	71-0-0 73-0-0
లంకపిండి	48-0-0 49-0-0
ఆముదాలు	60-0-0 61-4-0

12 శేర్ల మణుగు

అల్లం	8-0-0 8-8-0
యెల్లిగడ్డ	8-0-0 6-0-0
పల్కు నూనె	14-11-0
అలుగడ్డలు	2-12-0 3-4-0

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన సరుకులు పంపవచ్చును, తెప్పించుకోవచ్చును.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిద్దంబర్ బజారు, ఫోన్: 4890.

హైద్రాబాద్, ఏప్రిల్ 1

బంగారం	110-8-0
ఆశోకచీపులు	111-0-0
పవరను	72-0-0
వెండి తు. 100 కి.	193-0-0
వెండి తు. 1 కి.	1-15-6

దేశంలో ఉన్నత పాఠశాలాధ్యాపకుల కొరత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

దేశంలో ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకొరత చాలాతీవ్రంగా ఉంది. మాధ్యమిక ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకుకూడా కొరత ఉన్నా, అది అంత తీవ్రంగాలేదు. అయితే, టీచర్ సీర్లు, డ్రాఫ్స్ మెన్, మెకానిక్కులకు ఏర్పడినంత కొరత ఉపాధ్యాయుల విషయంలో ఏర్పడలేదు. ఇండియా ప్రభుత్వ కార్మిక ఉద్యోగకల్పనమంత్రిత్వశాఖ తాలూకు ఉద్యోగ సాధక కేంద్రాల డైరెక్టరేటు సిబ్బంది విభాగంవారు జరిపిన ఒక పరిశీలనవల్ల పై విషయాలు తేలాయి. 1957 జనవరి 1958 నవంబరు మధ్యకాలానికి సంబంధించి ఈ పరిశీలన జరిగింది 1957 నవంబరు మాసాంతంలో ఉద్యోగార్థులైన 8.86 లక్షల మందిలోను సుమారు 84,000 మంది అనగా 9.8 శాతం ఉపాధ్యాయుల ఉద్యోగాలకు తమ పేర్లను రిజిస్టరు చేసుకున్నారు. ఇందులో నూటికి 53వంతుల మంది అధ్యాపక శిక్షణపొందనివారు. నూటికి 47 మంది అధ్యాపక శిక్షణ పొందినవారు. దరఖాస్తు దారులలో నూటికి 74 మంది పురుషులు నూటికి 26 మంది స్త్రీలు.

స్త్రీలకు ఉపాధ్యాయవృత్తిపై ఎక్కువగా మోజువున్నట్లు, పురుషులలోవలెకాక వీరిలో ఎక్కువమంది ఉపాధ్యాయకళత్వంలో డిప్లొమాగాని డిగ్రీగాని పొందిన అనంతరమే ఉపాధ్యాయులుగా చేరడానికి ప్రయత్నిస్తున్నట్లు ఈ పరిశీలనవల్ల వ్యక్తమైంది. ఉద్యోగ సాధక కేంద్రాలలో వివిధ వృత్తులకు తమ పేర్లను నమోదు చేసుకున్న మొత్తం 8,35,117 మంది పురుషులలో 25,171 మంది ఉపాధ్యాయ వృత్తి కావాలని కోరారు. 56,166 మంది స్త్రీలలో 8,695 మంది ఉపాధ్యాయవృత్తి కావాలని కోరారు. ఉపాధ్యాయ ఉద్యోగాలలో దరఖాస్తు చేసుకున్న పురుషులలో 9,983 మంది అనగా 397 శతి ఉపాధ్యాయ శిక్షణ పొందినవారు. ఉపాధ్యాయ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న స్త్రీలలో 5903 మంది అనగా 68.4 శతి ఉపాధ్యాయ శిక్షణ పొందినవారు.

రిజిస్టరయిన శిక్షణ పొందిన ఉపాధ్యాయులసంఖ్య పంజాబు, మద్రాసు, కేరళ, ఆంధ్రరాష్ట్రాలలో గణనీయంగానేఉంది. కాని మణిపూర్, అస్సాం, త్రిపురా, హిమాచల్ ప్రదేశ్, ఒరిస్సా మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్ లలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు కొరతగాఉంది. దేశంమొత్తం మీద శిక్షణపొందిన ఉపాధ్యాయులలో నూటికి 95 మంది మద్రాసు, పంజాబు, కేరళ, ఢిల్లీ, మైసూరు, ఆంధ్రప్రదేశ్ లలో ఉన్నారు.

ఉపాధ్యాయ శిక్షణపొంది తమ పేర్లను నమోదు చేసుకున్న వారిలో నూటికి 11 మంది ఉన్నత హయ్యరు సెకండరీ పాఠశాలలలో ఉద్యోగాన్వేషిస్తున్న పట్టభద్రులు ఉన్నారు. నూటికి 28 మంది మాధ్యమికపాఠశాలల్లో ఉద్యోగాలకోసం అన్వేషిస్తున్నారు; నూటికి 61 మంది ప్రాథమిక పాఠశాలల్లో ఉద్యోగాలకోసం అన్వేషిస్తున్నారు.

భద్రతామండలి అత్యవసర సమావేశం జరపాలి

తన సరిహద్దులపై ఇజ్రాయిల్ దురాక్రమణ చర్యలపై చర్చజరపాలని రిజిప్ట్ అభ్యర్థన

కైరో, ఏప్రిల్ 1

ఇటీవల తన సరిహద్దులపై ఇజ్రాయిల్ జరిపినదురాక్రమణలపై చర్చజరపడానికిఐక్యరాజ్య సమితి అత్యవసర సమావేశాన్ని జరపాలని ఐక్య అరబ్ రిపబ్లిక్ కోరింది.

ఈ విషయాన్ని సమాచారశాఖాధికారి ప్రకటిస్తూ ఐక్య అరబ్ రిపబ్లిక్ ఉత్తర్యులకు వ్యతిరేకంగా పాలిస్టీనా యుద్ధసంధి జరిగిన ఎవరికీ చెందనిని ప్రదేశాన్ని ఆక్రమించుకోడానికి ఇజ్రాయిల్ పదేపదే జరిపిన దురాక్రమణచర్యల్ని సమీక్షించడానికి భద్రతామండలి అత్యవసర సమావేశాన్ని ఏర్పాటుచేయవలసిందిగాసమితి ప్రధానకార్యదర్శి డాగ్ హామర్షెల్డును ఈజిప్టు కోరినట్లు పేర్కొన్నారు. ఈదురాక్రమణలు మధ్యప్రాచ్యంలోని శాంతికే ప్రమాదకరంగా పరిణమించినట్లు హామర్షెల్డుకు హెచ్చరికచేయడం జరిగింది.

ఇజ్రాయిల్ మళ్లీ సిరియా సరిహద్దులలో దురాక్రమణ జరిపినట్లు సోమవారం మధ్యాహ్నం డెమాస్కస్ నుండి సమాచారం చేరగానే ఈవిజ్ఞప్తి చేయబడింది. ఇజ్రాయిల్ దురాక్రమణలకు ఐక్యఅరబ్ రిపబ్లిక్ సైన్యం చాలానష్టానికి గురిఅయినదట.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

బీహారు, బొంబాయి, పశ్చిమ బెంగాలు రాష్ట్రాలలోని జాతీయ విశాస కేంద్రాలలో 1956-57 1957,58 సంవత్సరాలలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల స్థాపన వ్యయంలో భాగంగా భారత ప్రభుత్వం ఆ రాష్ట్ర ప్రభుత్వాలకు వరుసగా 19 లక్షలు, 5 లక్షలు, 8 లక్షల రూ. లను మంజూరు చేసింది.

బెంగాల్ కౌన్సిల్ ప్రతిపక్షం వాకౌట్

మాజీ మంత్రిని విమర్శించినందుకు

కలకత్తా, ఏప్రిల్ 1

పశ్చిమ బెంగాల్ కౌన్సిల్ లోని ప్రతిపక్ష సభ్యులు యిటీవల రాజీనామా యిచ్చిన మాజీమంత్రి సిద్ధార్థ శంకర్ రేను ఒక కాంగ్రెసు సభ్యుడు విమర్శించినందుకు నిరసనగావాకౌట్ జరిపారు.

మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానాన్ని చర్చించేటప్పుడు ఈ సంఘటన జరిగింది.

లోకసభ వచ్చేసమావేశం హైద్రాబాద్ లో జరపాలి

లోకసభముందుకు అనధికార తీర్మానం: ఈ నెల 11 వ తేదీన చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

లోకసభ వచ్చే సమావేశాన్ని హైద్రాబాద్ లోగాని బెంగుళూరులోగాని జరపాలని సిఫార్సుచేసే శ్రీ ఖుస్వంత్ రాయ్ అనధికార తీర్మానం ఏప్రిల్ 11వ తేదీన చర్చకు వస్తుంది. ఈ తీర్మానానికి అనధికార తీర్మానాల బ్యాలట్ లో రెండో స్థానం వచ్చింది.

తొలి స్థానంవచ్చిన తీర్మానం మొత్తం కళాశాలలు, పాఠశాలలలో ఉన్న పరీక్షా విధానాన్ని మార్చిమార్చి వారి పరీక్షలపై విద్యార్థి తెలివిని గుర్తించి ప్యాసుచేయాలనీ కోరుతున్నది. దీనిని డా॥ డి.వై. గోహోకర్ ప్రతిపాదిస్తారు.

పిల్లలకు 14వ ఏటవరకూ నిర్బంధోచిత విద్యను అందజేయడానికి తగు చర్యల్ని చేపట్టాలనే శ్రీ బ్రాడ్ రాజ్ సింగ్ తీర్మానానికి మూడో స్థానం వచ్చింది

పార్లమెంటు సభ్యుడుగా 10 సంవత్సరాలు పనిచేసి 60 ఏండ్ల వయస్సుకు వచ్చిన వారికి పెన్షన్ యివ్వాలనీ శ్రీ రఘుబీర్ సాహీ తీర్మానానికి నాల్గోస్థానం వచ్చింది. బహుశా ఈ తీర్మానం చర్చకు రాకపోవచ్చు.

క్రమశిక్షణ, ఉత్తమగుణ శీలాలు

జాతికి ప్రధానమని శ్రీ ఎమ్. నరసింగరావు

హైద్రాబాద్, ఏప్రిల్ 1

జాతి అభివృద్ధికి క్రమశిక్షణ అవసరం. అభివృద్ధికార్యక్రమాలవల్ల జాతి నిరసంపదలతో తులతూగడం సాధ్యమైనా ఉత్తమ గుణశీలములు ముఖ్యము అని కమ్యూనికేషన్స్ మంత్రి ఎమ్. నరసింగరావు సుల్తాన్ బజారు ప్రభుత్వోన్నత పాఠశాల వార్షికదిన సందర్భం ఏర్పాటు చేయబడిన కార్యక్రమానికిఅధ్యక్షతవహిస్తూ పేర్కొన్నారు.

ఈపాఠశాలఆదర్శయుతంగా నడుపబడుచున్నందుకు మంత్రి ప్రశంసించారు.

వైమానికదళ దినోత్సవం

రాష్ట్రపతి సందేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

"వయస్సులో చిన్నదయినా, భారత వైమానిక దళం భారత ప్రజలకు ఉత్సాహాతిశయాలను కలిగించి, తనశక్తి సామర్థ్యాలతోను, క్రమశిక్షణతోను ప్రజల ఆదరాభిమానాలను విశేషంగా చూరగొన్నది" అని రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ భారత వైమానికదళం 25 వ వార్షికోత్సవం సందర్భంలో దళ నిర్వాహకులకు పంపిన శుభసందేశములో పేర్కొన్నారు.

"ఈ 25 సంవత్సరాల అల్పవ్యవధిలోను, ముఖ్యంగా గడచిన కొలది సంవత్సరాలలోను భారతవైమానిక దళం సాధించిన అభ్యుదయం, విజయాలు ప్రశంసనీయమైనవే గాక యితరులకు అసూయను జనింపచేసేటట్లుగా వున్నాయి. వరదలుమొదలైన ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు బాధితులకు సహాయంచేయడములో వైమానిక దళంనేసిన సేవ అపూర్వమైనది. భారత వైమానిక దళం ఆఫీసర్లకు యితర సిబ్బందికి, హృదయపూర్వకమైన శుభాకాంక్షలు పంపుతూ వారు సాధించిన సర్వతోముఖాభ్యుదయానికి నా అభినందనలు తెలుపుతున్నాను."

ప్రధాని సందేశం

భారత రక్షణ దళాలు తమ ప్రావీణ్యానికీ, శక్తిసామర్థ్యాలకూ పేరుపొందడమేగాక శాంతి, స్నేహ సంబంధమైన పనులు చేయడంలో కూడా ప్రసిద్ధి పొందారని భారత ప్రధాని శ్రీ జవహర్ లాల్ నెహ్రూ తమసందేశంలో పేర్కొన్నారు.

శ్రీ నెహ్రూ తమ సందేశంలో యింకా యిలా చెప్పారు:

"బాధితులకు సహాయంచేయడంలో మన వైమానికదళం ఎంతశక్తిమంతంగాను, ఎంత ఉత్సాహవంతంగానుకృషి చేయగలదో యిటీవల నిరూపించింది. వరదలు ముంచుకువచ్చినప్పుడు మన వైమానిక దళంవారు సింహళానికి వెళ్ళి బాధితులకు సహాయపడ్డారు. వారు చేసిన ఈసహాయం పలువురి ప్రశంసలను పొందింది."

రక్షణ మంత్రి సందేశం

"సంఖ్యా బలంలోను, వయస్సులోను చిన్నదైనా, మన వైమానికులు, వైమానిక దళ ఆఫీసర్ల నైపుణ్యం, ప్రజల యొక్క పూర్తి అండదండల ఫలితంగా భారత వైమానిక దళం అధునికమైన, కడుప్రావీణ్యమైన శుశిక్షితులైన సిబ్బందిగల, మంచినాయకత్వంగల దళంగా రూపొందింది" అని భారత రక్షణమంత్రి శ్రీ వి.కె. కృష్ణమీనన్ భారత వైమానికదళం 25 వ వార్షికోత్సవం సందర్భములో పంపిన శుభసందేశములో పేర్కొన్నారు.

శ్రీ మీనన్ తమ సందేశములో యింకా యిలా అన్నారు:

"మన యితర రక్షణ దళాలవలెనే మనమాతృభూమి రక్షణకొరకువైమానిక దళం నెలకొల్పబడినది. అంటే ఇంటగాని, బయటగాని దండయాత్రలకు అది నెలకొల్పబడలేదు వరదలు. యితర ప్రమాదాలు సంభవించినప్పుడు యితర దళాలతోపాటుమనవైమానిక దళం కడుసమర్థంగా పనిచేసింది. ఇటీవలే సింహళంలోవరదలున చ్చినప్పుడు మన వైమానికదళం బాధితులకు విశేషంగా సహాయపడింది. మనవైమానిక దళ సిబ్బంది నిర్వహణప్రావీణ్యం దేశభక్తి మనకు గర్వకారణాలు.

భారత వైమానిక దళానికిప్పుడు 25 ఏళ్లు నిండాయి మనదళం ప్రావీణ్యం శక్తిసామర్థ్యాలుకలిగివుండడమే గాక, జాతీయ, అంతర్జాతీయ జాతీయ దళమ ప్రశంసనీయంగా నిర్వహించినది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచీ నాకు మీతో ఏదో ఒకవిధమైన సంబంధం వుంటున్నది. ముఖ్యంగా గత 12 నెలలలోను ఆ సంబంధం మరింతసన్నిహితమైనది. మీకివేనా శుభాకాంక్షలు.

సర్దార్ సుర్జిత్ సింగ్ మజీథియా సందేశం

ఉప రక్షణమంత్రి సర్దార్ సుర్జిత్ సింగ్ మజీథియా ఈ క్రింది సందేశం పంపారు:

"యుద్ధకాలంలోను, ఆతర్వాత మన వైమానికదళం ఎట్టి దేశసేవను చేసిందీ వాకు స్వయంగా తెలుసు. గత పది సంవత్సరాలలోను వరదలు, జూనూబు మొదలైన ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు బాధితులకు మన వైమానిక దళం విశేషంగా సహాయపడింది. ఈ సంవత్సరం సింహళంలో యిటీవల వరదలు సంభవించినప్పుడు అక్కడి ప్రజలకు మన వైమానిక దళం సహాయపడింది. ధైర్యసాహసాలుగల మన వైమానికదళంలోని ప్రతి ఆఫీసరు, యితర సిబ్బందీ యింతటి స్వల్ప వ్యవధిలో అమూల్యమైన సేవచేసినందుకు నేను చాలగర్వపడుతున్నాను."

శ్రీ రఘురామయ్య సందేశం

ఉప రక్షణమంత్రి శ్రీ కె. రఘురామయ్య యీక్రింది సందేశము పంపారు:-

"వైమానిక దళం 25 వ వార్షికోత్సవం సందర్భములో వైమానిక దళ సిబ్బందీ కంతకూ నా హృదయపూర్వకమైన శుభాకాంక్షలను పంపుతున్నాను. మన వైమానికదళం ప్రావీణ్యం, క్రమశిక్షణలలోఉన్నత ప్రమాణాలను కలిగివుంది."

ముంద్రా తదితరులకు జరిమానా విధింపు

కలకత్తా, ఏప్రిల్ 1

నిన్న చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ మెర్స్ ఎఫ్ అండ్ సి ఓస్కార్ లిమిటెడ్ (కలకత్తా) డైరెక్టర్లు ముగ్గురికి, శ్రీ హరిదాస్ ముంద్రాకు కంపెనీల చట్టంకింద తేబడిన మూడు అభియోగాలకై మొత్తం రు. 990 లు జరిమానా విధించారు.

సెంట్రల్ రైల్వే

వేలం అమ్మకపు ప్రకటన

1890 సంవత్సరపు భారత రైల్వేల చట్టం IX లోని 55, 56 సెక్షనుల ననుసరించి పుస్తకాలలో ఎంటరు చేయబడకుండా భారీ ఎత్తున ఉన్న సామాన్లు, పార్సిళ్లు అనగా సిమెంటు, గాజు సామాన్లు, ఇనుప సామాన్లు తదితర చిల్లర వస్తువుల వంటివి. ఆదివారం 1958 ఏప్రిల్ 20 వ తేదీన ఉదయం 10 గంటలనుంచి సికిందరాబాదులో నున్న గూడ్సు షెడ్ వద్ద బహిరంగ వేలంలో అమ్మబడును.

వైకముచెల్లించుటకు షరతులు: అక్కడికక్కడే రొక్కాన్ని చెల్లించాలి. సరియైన మొత్తాన్ని మాత్రమే ఇవ్వాలి. అధిక విలువలు గల నోట్లు తీసుకొనబడవు.

వేలం వేయదలచిన వస్తువుల సరియైన వివరణ, నాణ్యత, పరిమాణములకు సంబంధించి రైల్వే వారు ఎంత మాత్రం బాధ్యత వహించరు. పైగా వేలం వేయదలచిన వస్తువులను వేలం వేయకుండా నిలిపివేసే అధికారాన్ని కలిగి ఉంటారు.

వేలం వేయదలచిన వస్తువుల వివరాలను తెలిపే కరపత్రాలను క్రిందిపోట్ల నుంచి వేలం వేసే రోజుకు ఒక వారం ముందుగా పొందవచ్చును.

1. క్లర్క్- ఇన్-ఛార్జ్, అన్ కనెక్టెడ్ గూడ్స్ అండ్ పార్సిల్స్ ఆఫీసు, సికింద్రాబాదు స్టేషన్.
2. హెడ్ పార్సిల్ క్లర్క్, సికింద్రాబాద్.
3. ది గూడ్స్ ఇన్స్పెక్టర్, సికింద్రాబాద్.
4. ది చీఫ్ గూడ్స్ క్లర్క్, హైద్రాబాద్.
5. క్లర్క్ ఇన్ ఛార్జి, సిటీ బుకింగ్ ఆఫీసు, మదీనా బిల్డింగ్స్, హైద్రాబాద్.
6. ది స్టేషన్ మాస్టర్స్, హైద్రాబాద్, కాచిగూడ, బోలారం.

ఈ విషయంలో పూర్తి వివరాలను క్లెయిమ్స్ సూపరింటెండెంట్, సెంట్రల్ రైల్వే, మెట్టుగూడ, సికింద్రాబాద్ - వారినుంచి పొందవచ్చును.

వస్తువులను 1958 ఏప్రిల్ 19 వ తేదీన పగలు 11-00 గంటలనుంచి 5 గంటల వరకు తనిఖీ చేసుకొనవచ్చును.

సికింద్రాబాద్
27-3-1958

వి. గణేశ్ రావు
క్లెయిమ్స్ సూపరింటెండెంట్.

బుధవారం 2
గురువారం 3 ఏప్రిల్ తేదీలందు
పగలు 2-30 నిమిషాలకు
ప్రత్యేక మ్యాటినీలు.
'సతీసక్కుబాయి'
(తెలుగు)
తారాగణం.- ఎస్. వరలక్ష్మి, కన్నాంబ, సూరిబాబు.
దీపక్ మహల్
హైద్రాబాద్.
(ఫోన్: 2697.)
తగ్గింపుటేట్లలో.

4 వ సంయుక్త వారము.



ఎన్. టి. రామారావు, జమున, నాగేశ్వరరావు మొదలగువారు.

కమల్ హైద్రాబాదు.
అలంకార్ సికింద్రాబాదు.
ఆటల సమయములు: 6-0, 9-30 గం॥
లక్ష్మి వరంగల్.
(Trupix) కర్నాటక్ విడుదల.

అద్భుతమైన 6 వ సంయుక్త వారము
పంటనగరములలో విజయభేరి మ్రోగించుచున్న
ఉత్తమ కథావస్తువు.
అశోకా పిక్చర్సు వారి
భూలోకరంభ
(తెలుగు)
తా॥ అంజలి, జమినీగణేశన్, రేలంగి, రాజసులోచన, చలం, ముక్కామల. ఇ వి. సరోజ.
ప్యారడైజ్ సికింద్రాబాద్. సాగర్ హైద్రాబాద్.
రామా టాకీస్- వరంగల్.
Trupix] ఛమ్రియా విడుదల.

2 రోజులు మాత్రమే.
మహీ ప్రొడక్షన్స్
శ్రీ గౌరీమాహాత్మ్యం
(తెలుగు)
నటవర్గము: శ్రీరంజని, ఎన్. టి. రామారావు, రేలంగి.
సూర్ మహల్ టాకీస్ - అంబర్ పేట.
(CIMA) ఎస్. ఎన్. ఎ. పి. విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
ఇంపైన సంగీతము, వినోదమునకు, ఉత్తమ చిత్రము.
సంభ్రమాశ్చర్యముల గొల్పు గొప్ప అపరాధ పరిశోధక కథావస్తువు.
సిప్పీ ఫిల్మ్స్ (ప్రయివేట్ లిమిటెడ్) సమర్పించు
'లైట్ హౌస్'
తా॥ అశోక్‌కుమార్, నూతన్, నిగార్, జానీవాకర్, శీలావాజ్.
అశోక్ హైద్రాబాద్. లిబర్టి హైద్రాబాద్. మనోహర్ సికింద్రాబాద్.
[Trupix] విజయ విడుదల

శుక్రవారం (4-4-58) గొప్ప విడుదల
రేడియన్ టి మువీస్ వారి
'తీస్రీ గల్లి'
తారలు:- శ్యామ, అభి, లీలామిశ్ర, గోప్, ప్రేమ్ అదిబ్.
ఒకే పర్యాయము:
ప్యాలెస్ & మినర్వా
హైద్రాబాద్. సికింద్రాబాద్.
శ్యామసుందర్ పిక్చర్స్ రిలీజ్.
Trupix

రు. 15,000/- ఉచితము

తులము బంగారము అమృత్‌సర్ లో
రు. 2-8-0.

ఈ బంగారము గీటురాయిపై నిజమైన బంగారపుగీతలను చూపించును. బంగారమువలెనే కరిగిదానిని మించి యుండును. అన్నివిధములైన నగలు తయారుచేయవచ్చును. గొప్ప అనుభవజ్ఞులైన నగల వర్తకులు సయితము దీనిని గుర్తించలేరు. మార్కెటులో ప్రఖ్యాతికొఱకు దీనిని తులము రు. 2-8-0, 8 తులములు రు. 7-0-0, 6 తులములు రు. 18/-, 15 తులములు రు. 30/- వరకు నిర్ణయించబడినవి. నేడే తమ ఆర్డర్లను పంపి వివాహములు పండుగలకు మీ అభిరుచికి తగిన నగలకొఱకు తప్పక వారండి. నకిలీ బంగారమని ఋజువు చేసినవారికి రు. 15,000/- బహుమతి ఇవ్వబడును.

PRADHAN KARYALYA
P. B. 75 [D-148] Amritsar.

ది వర్మా ఫార్మసి ప్రై. లిమిటెడ్ పూనా-2
ప్రభాత్ మంజన్
పై కంపెనీవారిచే తయారు కాబడిన ప్రభాత్ మంజన్ ఇది బజారులో వాడు మంజనుకన్న శాస్త్రోక్తముగా తయారు చేయబడిన పండ్లపొడి ఇది పండ్లను తెలుపు చేయుటయే కాక అన్ని క్రిములను మూలముచేసి నోటియందు దుర్వాసనలేకుండా చేయును. ఇది వన ఔషధి ప్రకారము తయారు చేయబడినది.
ప్రతిచోట అమ్మబడును.

గోలకొండ పత్రిక
చందారేట్లు

సంవత్సరమునకు	రు. 27 లు
అర్ధ సంవత్సరముకు	రు. 14/-
మూడు నెలలకు	రు. 7/-
ఒక పత్రిక వెల	7 నయా పైసలు

మూడు నెలలకు తక్కువ కాలమునకు చందా తీసికొనబడదు
మేనేజరు
గోలకొండ పత్రిక.

15 వ (సోలో) వారం
ఎ. వి. ఎమ్. వారి
'భా భి'
(హిందీ)
నేడే చూడండి.
ప్రభాత్ - హైదరాబాద్.
మరియు
లక్ష్మీటాకీస్ - నాందేడ్
14 వ వారం.
చంద్రకాంత్ - రాయ్‌చూర్
7 వ వారం.
మోహన్ - ఔరంగాబాద్
3 వ వారం
కర్నాటక విడుదల.
(Trupix)

2 రోజులు మాత్రమే

కృష్ణా టాకీస్-హైదరాబాద్
శ్రీనేషనల్ ఆర్టు పిక్చర్స్
విడుదల.
(Cima)

మళూచి ప్రబలత

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 1

తాలూకాలోని ఎన్ ఇ ఎస్ బ్లాకులున్న ప్రదేశాలలోకూడ ప్రజారోగ్యాధికారి గుర్తించినది అంటువ్యాధులు వ్యాపిస్తున్నవి

ఇటీవలనే మునిసిపాలిటీ అయిన తాడేపల్లిగూడెం, గణపవరం, పెంటపాడులలోనే గాక అత్తిలిలో కూడ మళూచి ఎక్కువగానే ఉన్నది కొన్ని చోట్ల టీకాలు వేయడానికి వేక్సిన్ లేదట

ఈసంవత్సరం వేసవి తీవ్రంగాఉండటంతో ఈ అంటువ్యాధులు, వడదెబ్బ, ప్రమాదాలకు చాలమంది ప్రాణాల్ని కోల్పోగలరని భావించ బడుతున్నది

కడకట్లలో కన్నపు దొంగలు

కడకట్లలో యిటీవల ఒకయింటిలో దోపిడిదొంగలు ప్రవేశించి రు 2,500 విలువైనవన్నిగల్ని అపహరించారు గత ఐదేండ్లలో జరిగిన దొంగతనాలలో దొంగలెవరూ పట్టుబడలేదు.

యువకుని ఆత్మహత్య

పట్టణ సివార్లలో ఎవరో తెలియని ఒక 25 సంవత్సరాల యువకుడు ఇటీవల ఆత్మహత్య చేసుకొన్నాడు

కలరా నిరోధం

జిల్లా అసిస్టెంట్ హెల్తు ఆఫీసర్ శ్రీ వి రాధాకృష్ణమూర్తి విలేఖరులతో ముచ్చటిస్తూ జిల్లాలో కలరా నిరోధించబడిందనీ, మళూచిప్రబలంగా ఉందనీ అన్నారు నర్సాపురంలో మళూచి ఎక్కువగా ఉన్నదని తెలిసి ఆయన అక్కడికి వెళ్ళారు

తాడేపల్లి గూడెంలో గత నెలలో మళూచికి 14 మంది చనిపోయినట్లు తెలుస్తున్నది ఈ వ్యాధి నిరోధానికి జరిగే కృషి సంతృప్తికరంగాలేదు. అప్పన్నపేటలో నలుగురికి వ్యాధి సోకగా ఒకరు చనిపోయారు

వేగన్ల కొరత

వేగన్ల కొరతవలన బియ్యం ఎగుమతి చురుగ్గా జరగడంలేదు. గత 15 రోజులలో కేరళకు 70 వేగన్ల బియ్యాన్ని ప్రయివేటు వ్యాపారులు ఎగుమతిచేశారు బంగారు తీగలు అసలు లభించడమే లేదు

చర్లగూడెం హత్యాకాండలోని ముద్దాయిలందరి విడుదల

సాక్షులందరూ సీతారామరెడ్డి బంధువులేనని జడ్జి వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 1

మాజీ హైదరాబాద్ జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ సీతారామరెడ్డి, గర్భంతోనున్న అతనిభార్య, నాలుగు, రెండేళ్ళ వయస్సుగల యిద్దరు పిల్లల్ని 1957 ఆగస్టులో చెర్లగూడెం గ్రామంలో హత్యచేసిన కేసులో ఏడుగురుముద్దాయిలనూ హైదరాబాదు జిల్లా మరియు సెషన్స్ జడ్జి షమియుద్దీన్ మహ్మదు నిన్న విడుదలచేస్తూ తీర్పు యిచ్చారు.

సరియైన సాక్ష్యంలేదని చెప్పి ఆ కేసును కొట్టివేస్తూ "ఈ దారుణమైన హత్యాకాండకు కారణ భూతులైన వారిని శిక్షించకుండా విడిచిపెట్టడం విచారకరమే అయినా, ఈకేసు పరిస్థితులలో మరోమార్గం లేదు"అన్నారు

స్వర్గీయ సీతారామరెడ్డి భూస్వామి, జిల్లా కాంగ్రెసు నాయకుడు

ముద్దాయిలలో నలుగురు శ్రీసీతారామరెడ్డి సేవకులు, మిగిలిన ముగ్గురూ చర్లగూడ గ్రామస్థులు

కోర్టుకు విచారణకు వచ్చిన సాక్ష్యులందరూ శ్రీ సీతారామరెడ్డి బంధువులేనని జడ్జి అన్నారు ఒక్క బంధువులనే ఎందుకు కోర్టుకు పిలిచిందీ ప్రాసిక్యూషన్ వివరించలేదు ఇతర స్వతంత్రులైన సాక్ష్యులున్నప్పుడు బంధువులనే పిలిపించడంలో కొంత అనుమానం ఉంటుంది ఈసంఘటన జరిగిన వెంటనే ముద్దాయిల యిండ్లను శోధించి వారిసుండి ఎట్టి వస్తువులనూ తీసుకొనక పోవడానికిగల కారణాల్ని కూడ ప్రాసిక్యూషన్ పేర్కొనలేదు సాక్ష్యంలో యితర లోపాలుకూడ ఉన్నవి. (యు పి ఐ)

భగవాన్ శ్రీసత్యానందమహర్షి భక్తమండలి

బొంబాయి, ఏప్రిల్ 1

బొంబాయి ఖేడ్‌గల్లి సయారోడ్‌లో తేది 21-3-58 రోజున సాయంత్రం 5 గంటలకు సైమండలి యొక్క షష్ఠమ వార్షికోత్సవము శ్రీ వ్యాపరిశెట్టి వెంకటేశ్వర్లుగారిఅధ్యక్షతన జరుపబడినది

మొదలు మండలి యొక్క కార్యదర్శి శ్రీ మచ్చ వెంకటస్వామి గారు నివేదికనుచదివిరి పిమ్మట సర్వోదయ యోగ వ్యాయామశాల సంచాలకులు నికమ్ గురూజీగారు మండలి యొక్క కార్యములను ప్రశంసిస్తు "అన్నివిద్యల కంటె ఆధ్యాత్మికవిద్య గొప్పదనియు, దానిని సాధించుట కష్టమనియు పట్టు విడువకుండ భక్తిని పెంచుకొని ఆత్మశాంతినిపొంది, యితరులను గూడ తన వలె సన్మార్గులను చేయవలెననిచెప్పిరి తరువాత శాన్ భాగ్ గారు ఉపన్యసిస్తూ "మానవునకు మనశ్శాంతి కావలయు నేని సద్గురువునకు శరణుడు కావాలి" అనిరి అటుపిమ్మట శ్రీ వంగసోమలింగముగారు "ఆధ్యాత్మిక కేంద్రానికి తగిన ప్రశాంతమైన స్థలము కావలయుననియు అట్టిదానికి మనమందరము ప్రయత్నము చేయవలయునని"చెప్పిరి తరువాత దిగ్గుసిద్ధిరామ్‌గారు "అత్యుత్తమమైన మానవజన్మమెత్తి కూడమనుష్యుడు సాంసారికభోగములకు లొంగి దుర్వ్యసనములకులోనై అతనుసాధించతగిన మోక్షసామ్రాజ్యమునకు దూరమగుచున్నాడనియుతెలిపిరి తరువాత శ్రీ రాపెల్లి రాజేశ్వర్‌గారు ప్రస్తుతయుగములో కపట వేషధారులైన గురువులు చాలమన్నారనియు, అటువంటివారివలలో పడి దుర్గతుల పొందకుండ ఆత్మసాక్షాత్కారమునుపొందిన మహాత్ములచేరి తన పాపకృత్యములను మాని పరమాత్మ పదవి నందవలెనని తెలిపిరి అంతేగాకుండ మానవుడు మానవునిగా నుండవలెనన్నచో సత్సాంగత్యము అవసరమనిరి

సవ్య సాహితీ సమితి

హైదరాబాదు, ఏప్రిల్ 1

శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయములో "భీమన్న కావ్య కుసుమాలు" కృతి సమర్పణ మహోత్సవం 30 వ తేదిన జరిగింది.

ఈ గ్రంథం నవ్యసాహితీ సమితి ఆరవ ప్రచురణ ఇంతవరకూ సమితి చేస్తున్న కృషినివివరిస్తూ సమితి కార్యదర్శి శ్రీ ఇసుకపల్లి దక్షిణా మూర్తి గారు సమితి ఆశయాలను, ఆశయ సాధనకు చేస్తున్న కృషిని పేర్కొన్నారు సమావేశం ఆచార్య కురుగంటి సీతారామయ్యగారు వేదపఠనం చెయ్యటంతో ప్రారంభమైంది.

సమావేశానికి అధ్యక్షత వహించిన డా॥ తెలవాడ గోపాలరెడ్డిగారుఇలా అన్నారు "ఈ సమితి చేస్తున్నకృషిని శ్రద్ధగా పరిశీలిస్తున్నాను. పీఠికృషి హర్షించతగినది. ఈకావ్యకుసుమాలు వ్రాసిన భీమన్నగారు చక్కని కవితాశిల్పం కలవారు మంచి భావ సంపద గలిగినవారు వారు ఇంకా మంచి కావ్యాలు వ్రాయవలసిందిగా ఆశీర్వదిస్తున్నాను"

శ్రీ నీలం సంజీవరెడ్డిగారు కావ్యావిష్కరణం చేశారు పసుపు గుడ్డలో కట్టిన గ్రంథాన్ని ఆవిష్కరిస్తూ ఇలా అన్నారు "ఇంతమంది రచయితల మధ్య కొంత సమయం గడపటానికి నాకెంతోసంతోషంగావుంది ఈఆవిష్కరణ నన్ను చేయుమని అడగటంలో మీభావనఏమిటో తెలుసు. నా ఉద్దేశం గూడా మీకుచెప్పాలి. కావ్య సంబంధమై విశిష్టతనుగురించి మాట్లాడడానికి డా॥ దివాకర్లవంటి పండితులున్నారు నేనల్లా సరదాగా ఈమంచిపని జరుగుచున్నచోట కొంచెంసేపు గడుపుదామన్నఉద్దేశంతోవచ్చాను శ్రీ కల్లూరి సుబ్బారావుగారు మాఅందరికి గురుతుల్యులు వారికిజరిగే ఈ గౌరవం చూడటంమీకు ఎంతో సంతోషంగా వుంది"

శ్రీ బోయి భీమన్నగారు కృతిభర్తయైన శ్రీ కల్లూరి సుబ్బారావుగారినిచందనతాంబూలాలతో మానూతన వస్త్రాలతోనూసత్కరించి తమకావ్యాన్ని పూలలో పెట్టి శ్రీ సుబ్బారావుగారికి అందచేశారు ఆ సమయంలో శ్రీభీమన్న తమ గ్రంథంనుండి కొన్ని పద్యాలు "పిల్మోడ్పు" అన్న శీర్షికక్రింద వివరదివి వినిపించారు సుబ్బారావుగారికి కావ్యాన్ని అంకితమిస్తూ వ్రాసిన పద్యాలివి

శ్రీ కల్లూరిసుబ్బారావుగారు ప్రసంగిస్తూ ఇలా అన్నారు

"మీలో చాలామందికి తెలియకపోయినా నా మాతృభాష కన్నడం ఒక్కొక్కసారి నాకు తెలుగుభాషలో కలిగిన ప్రకాశాన్ని, అనుభవాన్ని గూర్చి ఆలోచించుకునిచూస్తేఆశ్చర్యం కలుగుతూవుంటుంది తెలుగుసాహిత్యములో అనేకవిధాలుగా కృషిచేస్తున్న వారికిచేసిన సహాయం చేయాలనే ఉద్దేశముతో గ్రంథప్రచురణకుతలపెట్టాను శ్రీభీమన్నచక్కగాకవిత్వంవ్రాస్తాడు అతని పుస్తకంఒకటి అచ్చువేస్తేబాగుండును అనితోచి ఈపుస్తకాన్ని వెలువరించాం నాకు లేపాక్షి శిల్పాలంటే అమితమైన ప్రీతి

జీర్ణావస్థలోవున్న ఆశిల్పాలను, చిత్రాలనుచూచినప్పుడు నాకు చాలా బాధ కలిగింది ఎలాగైనా నాశక్తి వంచన లేకుండా ఆశిల్పవైశిష్ట్యాన్ని నిలబెట్టాలన్న తలంపుతో కృషిచేస్తున్నాను మరి భగవదేచ్ఛ ఎలావుంటే అలా జరుగుతుంది ఈ నవ్య సాహితీ సమితి వారు చేస్తున్న కృషిగూడా బాగానే వుంది మన దక్షిణామూర్తిగారు శ్రమపడి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సమితి బాగా శక్తివంతముగా పనిచెయ్యాలని కోరుకున్నాను"

ఈ పుస్తకానికి పరిచయం వ్రాసిన ఆచార్య కురుగంటి సీతారామయ్యగారికి, పరామర్శవ్రాసిన శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారికి, చక్కని చిత్రాలు గీసిపెట్టిన శ్రీ పి ఆర్ రాజుగారికి, గ్రంథ ముద్రాపకులు శ్రీ యస్ సి యస్ వెంకటాచారి గారికి సన్మానములు జరిగాయి. కాశ్మీరు శాలువలతోనూ, చందన తాంబూలాలతోనూ శ్రీ కల్లూరి సుబ్బారావుగారు వారిని సత్కరించారు

గ్రామ వార్తలు

ప్రభుత్వ ఉపాధ్యాయులసంఘం, ఘనపురం యూనిట్ ఎన్నికలు

ఘనపురం, ఏప్రిల్ 1

ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘము ఆంధ్రప్రదేశ్ యొక్క కొత్త నియమావళి ననుసరించి, ఘనపురం (వరంగల్లు తాలూకా) కేంద్ర పాఠశాల తత్ అనుబంధ పాఠశాలలును, కాటికొండ చిలుపూరు, క్రిష్ణాజీగూడెం, పత్తేపురం పాఠశాలలను కలిపి ఒకే యూనిటుగా పరిగణింపబడినది. ఏబది మంది ఉపాధ్యాయులుగల యూనిటుకు 28-3-58 బుధవారం నాడు జిల్లా శాఖ కార్యదర్శి శ్రీ వి సుబ్బారావుగారి అధ్యక్షతన ఎన్నికలు జరిగినవి. శ్రీ యు శామేశ్వరరావు (పి ఉ కేం. పా. ఘనపురం) గారు రిటర్నింగ్ ఆఫీసర్ గా ఉండి ఎన్నికలకు తగు ఏర్పాట్లు ఒనర్చినారు ఘనపురం యూనిటు యొక్క కార్యవర్గమునకు ఈ క్రింది ఉపాధ్యాయులు ఏకగ్రీవముగా ఎన్నుకోబడినారు

1 కార్యదర్శి శ్రీ ఎ రాంచర్ రాజు (స. ఉపా చిలుపూరు) 2 కోశాధికారి శ్రీ టి రామమూర్తి (స ఉపా ఘనపురము) సభ్యులు (3) శ్రీ ఎ కృష్ణమూర్తి (స ఉపా ఘనపురం) (4) శ్రీ వి వెంకటరాజు (స ఉపా రాజవరం) (5) శ్రీ వరహరి (ప్రి ఉపా పల్లగుట్ట) (6) శ్రీ కె. నాగభూషణం (స ఉపా కాటికొండ) (7) శ్రీ టి ప్రకాశం (స ఉపా నమలగొండ) వీరేగాక మడికొండ శాఖకు ప్రతినిధులు (తాలూకా కౌన్సిలర్లు) ఎన్నికైనారు.

గ్రామనాయకుల శిక్షణ శిబిరము

చేగూరు, ఏప్రిల్ 1

జాతీయ విస్తరణ సేవాకేంద్రం చేవెళ్ళ ఆధ్వర్యమున చేగూరులో గ్రామనాయకుల శిక్షణ శిబిరం తేది 24-3-58 నుండి 28-3-58 వరకు జరుపబడినది. ఇంచుమించు 50 మంది పరిసర గ్రామనాయకులు ఈ శిక్షణలో పాల్గొన్నారు కుర్షీద్ హుసేన్ గ్రామసేవక్ మరియు టి పి వెంకట్ రెడ్డి, గ్రామసేవక్ షాబాద్ గారు చాల ప్రయత్నముచేసి ఈ శిక్షణ శిబిరము జయప్రదముగా చేసినారు బ్లాకు అధికారులు మరియు బి. డి ఓ జనార్దన్ రెడ్డిగారు ఈశిక్షణలో ప్రసంగించినారు

శ్రీ జిల్లా వెల్ఫేర్ అధికారి ఈ శిబిర ప్రారంభోత్సవము చేశారు

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పారితోషికోత్సవము

కొత్తూర్, ఏప్రిల్ 1

షాహాబాద్ తాలూకాలోగల కొత్తూర్ గ్రామ పాఠశాలనూతనభవనమునకు శ్రీ అరిగె రామస్వామి ఎం ఎల్. ఎ అధ్యక్షతన శ్రీ కె విఠలరంగారెడ్డి హోంశాఖ మాత్యులు ప్రారంభోత్సవము చేసిరి శ్రీవారు ఉదయం 11 గంటలకు గ్రామమునకు రాగానే గ్రామపెద్ద హరిజన బుచ్చయ్య పూలమాలాలంకృతులు యొనర్చి 12 జతల ఎద్దులబండిపై ఊరేగింపుజేసి పాఠశాలకు వచ్చినతదుపరి ప్రారంభోత్సవము జరిపిరి శ్రీ మంత్రిగారికి శ్రీ రాంప్రసాద్ వైద్యగారు సన్మాన పత్రము సమర్పించిరి దానికిసమాధానముఇస్తూ గ్రామ చుట్టుపట్ల రైతులు పొగాకు మిర్చి, పల్లి, ఆముదం పండించిన భూములపై భూస్వారా ప్రభుత్వము విధించినందులకు యీ సంవత్సరమే వర్షములులేక సరియైన పంటలులేవని పన్నులు (భారాభాస్) చెల్లింపజాలకున్నామని విన్నవి పత్రమొసగబడినందున దానిపై మంత్రిగారు శ్రద్ధ వహించగలనని తెలిపిరి

తదుపరి జిల్లాఅధ్యక్షులు శ్రీయం భోజరెడ్డిగారు, శ్రీ అరిగె రామస్వామిగారుఉపన్యసించిరి ఇట్టి సభలో సుమారు 1000 మందికి పైగా ప్రజలు పాల్గొనిరి, కె కిష్టయ్యమండల కాంగ్రెస్ గారి కృతజ్ఞతలచే సభ ముగిసెను. తరువాత అల్పాహార విందు జరిగినది

మంథెనతాలూకా ఉపాధ్యాయ సంఘం

మంథెన, ఏప్రిల్ 1

మార్చి 28 వ తేదిన స్థానికోన్నత పాఠశాలలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘపు మంథెన తాలూకా కార్యవర్గమున కెన్నికలు జరిగి ఈక్రిందివారలెన్నుకొనబడిరి -

అధ్యక్షులు శ్రీయం, శంకరరావుగారు బి ఏ, బి ఎడ్ ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఉపాధ్యాయుడు, కార్యదర్శి శ్రీ కె విస్సయ్యగారు, జె. బి. యస్. మంథెన ఉపాధ్యాయుడు, వ్యవస్థాపక కార్యదర్శి శ్రీ ఆర్. సీతారాంరావుగారు ప్ర. ఉపా మంథెన, సంయుక్త కార్యదర్శి శ్రీ డి మహాదేవుగారు, ఆరెంద ప్రాథమిక పాఠశాల, ప్రధానాధ్యాపకులు, కోశాధిపతి శ్రీ యస్ ప్రభాకర్ గారు ఓడేడ్ ప్రా పా ప్రధానాధ్యాపకులు

ప్రభుత్వ కుటీర పరిశ్రమల అమ్మకపు డిపో వార్షికపుస్టాకు అంచనాల నిమిత్తం ఏప్రిల్ 1వ తేదీనుండి 7వ తేదీవరకు మూసి ఉంటుంది

స్థానిక పరిపాలన శాఖామాత్యులు శ్రీ కె బ్రహ్మానందరెడ్డి మార్చి 31న బయలుదేరి తెజవాడ వెళ్ళినారు అక్కడినుంచిగోదావరిమల్లవరంరాజమండ్రి,సీతానగరం,తొర్రిగడ్డలు వెడతారు ఆయన మళ్ళీ ఏప్రిల్ 8 ఉదయం హైదరాబాదు వస్తారు

సాంఘిక సంక్షేమ, కార్మిక శాఖామాత్యులు శ్రీ డి. సంజీవయ్య 2వతేదిసాయంకాలం రైలులోబయలుదేరివెళ్ళి విశాఖపట్నం, బొందూరు, శ్రీకాకుళం, కనుగులవానిపేట, నాగునికటకం, అబ్బూరు, పాతపట్నం, పర్లాకిమిడి మీదుగా సరుల,చెక్కలి, బ్రాహ్మణతర్ల, సోంపేట రాజాపురం, బగాతి, ఇచ్ఛాపురంలలో పర్యటిస్తారు ఆయన మళ్ళీ 10 వ తేదీ ఉదయం హైదరాబాదు వస్తారు

వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ పి తిమ్మారెడ్డి 2 వ తేదీ సాయంకాలం బయలుదేరివెళ్ళి విశాఖపట్నంలో పర్యటిస్తారు ఆయన హనుమంతవాకలోని ప్రభుత్వ పాడి పరిశ్రమ కేంద్రాన్ని తనిఖీచేస్తారు ఆయన మళ్ళీ 7 వ తేదీన ఉదయం హైదరాబాదు వస్తారు

నోటీసు

ఇందుమూలమున సమస్త జనులకు తెలియచేయుట ఏమన నా క్లయింటు శ్రీ గరుడపల్లి అంజయ్య ఫీలుఖాన గారు, ఫీలుఖానలో గల గృహము మున్సిపల్ నెం 15-8-525, రసూల్ బి వ మునీరుద్దీన్‌కు చెందినది కొనుటకు అగ్రిమెంటు చేసుకునిరు 600/- (ఆరు వందల రూపాయిలు) అడ్వాన్స్ ఇచ్చియున్నాడు గనుక సదరు ఇంటిపైన ఎవరికైనను ఏవిధమైన అధికారము, హక్కులు వగైరా యున్నచో, వారు మూడు దినములలో దస్తావేజులతోసహా మాకు ఈక్రింది అడ్రసుపై తెలుపవలయును తర్వాత క్రయ దస్తావేజు రిజిస్టరు చేసుకొనబడును ఆపైన ఎవ్వరిదీ ఎట్టివుజరుచెల్లనేరదు.

ఇట్లు
కె. బి స్వామిగుప్త
బి. ఎ ఎల్. ఎల్. బి
అడ్వొకేట్,
ఆనందభవన్,
ఫీల్ ఖాన

ఇంజనుల అమ్మకము
'హాకా' హైదరాబాద్ (పబ్లిక్ గార్డెన్స్ ఎదురుగా)
ఈ హాకా వారు ఈ క్రింది ఇంజనులు అమ్మకమునకు సిద్ధముగా ఉన్నవని ప్రకటించుచున్నారు

(ఎ) కొత్తవి:

(1) ఆరమ్ స్ట్రాంగ్ సిడ్లీ- 7 హెచ్. పి, డిసెల్ ఇంజెన్ పంపింగ్ సెట్ 5/6" పంపుతో సహా రు 8,040/-
(2) బోలిండర్ 10 హెచ్. పి డిసెల్ ఇంజెన్ పంపింగ్ సెట్ 4/5" పంపుతోసహా రు 3,705/-
(3) ఫౌలర్ డిసెల్ ఇంజెన్- 8 హెచ్ పి రు. 2,608/-
(4) మార్స్ డిసెల్ ఇంజెన్స్- 8 హెచ్. పి రు 2,280/-
(5) సదరన్ క్రాస్ డిసెల్ ఇంజెన్ 10 హెచ్ పి రు 2,755/-
(6) టాంగె డిసెల్ ఇంజన్ 6 హెచ్ పి, రు 2,470/-
(7) యన్‌మార్ ఇంజనులు 3 హెచ్ పి రు 1,285/-
(8) రస్టన్ హార్సన్‌పి- పెట్రోల్ పేరఫిన్ ఇంజెన్- 4 5 హెచ్. పి రు 1,900/-

(బి) రీకండిషన్‌డ్ ఇంజన్లు

(1) డిట్స్ డిసెల్ ఇంజెన్ 9/18 హెచ్. పి. రు 2,400/-
(2) " " 5 హెచ్ పి రు 1,500/-
(3) సెంటిలో డిసెల్ ఇంజెన్ 5 హెచ్ పి రు 1,600/-
(4) కవెన్‌ట్రీ విక్టర్స్ డిసెల్ ఇంజెన్ 5/7 హెచ్ పి రు 1,800/-
(5) ఫర్‌మన్ డిసెల్ ఇంజెన్ 8 హెచ్ పి రు 1 800/-
(6) యన్‌మార్ డిసెల్ ఇంజెన్ 4 హెచ్. పి రు 1,100/-
(7) హోలెట్ డిసెల్ ఇంజెన్ 8 హెచ్, పి రు 2,000/-
(8) రస్టన్- 4"/5" పంపు మరియు బేస్ ప్లేట్ తోసహా- 7/11 హెచ్. పి. రు. 4,200/-

సెంట్రిఫ్యూగల్ పంపులు, జి ఐ అండ్ డబ్ల్యు ఐ పైపులు (స్టాండర్డు కంపెనీలలో తయారైనవి) వివిధసైజులలో గలవు రైతుల లాభము కొరకు తక్కువ రేట్లతో ఇవ్వబడుచున్నవి ధరలు స్థిరమైనవి

సం॥ ఏ. వి. సుబ్బారావు
స్పెషల్ ఆఫీసర్.

ప్రథమముగా ప్రవేశపెట్టుచున్నారు.
సిల్కీ: ఐస్ క్రీమ్ కుల్ఫీ, అండ్ త్రీ- ఇన్- వన్- క్రిస్టల్ ఫ్రూట్స్ గుడ్లు & పొడికలియనివి.
ఒక పర్యాయము దయచేసిన మీకే తెలియును.
దర్శించండి
నిమాని దర్బార్ హోటల్
నయాపూల్ - హైదరాబాద్-(ద)
(Margo) ఫోన్ 5597

ఎల్లప్పుడు నవీనరకములుగల
ఉలెన్ సూటింగులు- పార్కస్కిన్స్, బుక్‌షర్టింగ్, రాయన్ ఫాబ్రిక్స్, మరియు తదితరమైన పురుషుల దుస్తులు.
ఆర్. పెంటోజి
క్లాత్ మర్చంట్
పత్తర్ గట్టి, హైదరాబాద్. ఫోన్. 4789.
వివాహములకు, పండుగలకు, నిత్యావసరములకు,
ప్రత్యేక ఎన్నికలకు
(A A)

అద్భుతమైన 14 వ సంయుక్త వారము
మీ కుటుంబములతో చూచి ఆనందించండి
ఫిలిమ్‌స్థాన్ వారి
'తుమ్‌సా నహీ దేఖ'
తా॥ పమ్మికపూర్, అమితా, బి. ఎన్. వ్యాస్.
సంగీతం ఒ. పి. నయ్యర్.
దిల్‌షాద్- హైదరాబాద్.
మరియు స్టేట్- ఔరంగాబాద్. హాలీజ్- నాందేడ్.
(Cima) ఫిలిమ్‌స్థాన్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

సువర్ణావకాశము
1958 సం॥ ఏప్రియల్ 1 నుండి 10 వ తేదీ వరకు
మీ బలము యౌవనము, పటుత్వము తగ్గినయెడల, వీరిని నమ్మకమైన ముఖ్య స్నేహితుడుగా భావించి, చూచి వారి 80 సంవత్సరముల అనుభవముతో కూడిన సలహాను పొందండి
40 రోజుల మోతాదు రు 25/- మాత్రమే
అన్నివిధముల జాడ్యములకు దివ్యమైన ఔషధము
హకీం విరుమల్ ఆర్యప్రేమి
రాయల్ హోటల్
నాంపల్లి - హైదరాబాద్.
హెడ్ ఆఫీసు ఆర్యన్ ఫార్మసి, నయాబజార్, అజ్మీర్.

4 వారము
నరసు స్టూడియోస్ మద్రాసు
సితారోంకే ఆగే
తారాగణం - వైజయంతిమాల, అశోక్ కుమార్, జానీవాకర్, రాజసులోచన,
దర్శకత్వం: జి పి జిప్స్ సంగీతం యస్. దత్తా
జముఉద్ అజంతా
హైదరాబాద్. సికింద్రాబాద్.
ఆటల సమయములు - 6-30, 9-30 గం॥
(Trupix) ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

రాబోవు మార్పు.
పూర్వము జరిగిన రామాంజనేయ యుద్ధము. ఎంతమంది భారతీయులకు తెలియును?
వెండితెర నలంకరించుచున్న ఉత్తమ చిత్రము.
రవికళచిత్ర సమర్పించు
"రామాంజనేయ యుద్ధం"
[హిందీ]
నటీనటులు నిరూపరాయ్, మన్‌హర్ దేశాయ్, ప్రేమ్‌అదిప్ దుర్గాఖోటె, షీలావాజ్ & భుజబాల్
సంగీతం & దర్శకత్వం. ఎస్. ఎన్. త్రిపాఠి
కృష్ణా & రాజేశ్వర్
హైదరాబాద్. సికింద్రాబాద్.
(Trupix) లక్ష్మి ఫిలిమ్స్ విడుదల

శుక్రవారం (4-4-58) గొప్ప విడుదల.
రత్నదీప్ పిక్చర్స్ వారి
సాక్షి గోపాల్
తా॥ భారత్‌భూషణ్- మిస్‌నందా- మదన్‌పురి- అచల-
సంగీతము - చిత్రగుప్త. లిరిక్స్ - భారత్‌వ్యాస్.
దర్శకత్వం:- బాలచంద్రగుప్త అండ్ రమనిక్ వైద్య
రాయల్ & లిబర్టి
హైదరాబాద్. హైదరాబాద్.
మరియు ముక్రం - జాల్నా నవయుగ్ - లాతూర్.
(Trupix) శ్రీ సినికార్పొరేషన్ రిలీజ్.

నాణ్యమైన నాల్గవ సంయుక్త వారము
గేవాకలర్ దృశ్యములతో, అనేక ట్రిక్ సీనులతో, మనోరంజకముగాతయారైన గొప్ప భక్తిదాయకమైన చిత్రం
బసంత్ పిక్చర్సు వారి
శ్రీరామభక్త హనుమాన్
(తెలుగు)
మాటలు, పాటలు శ్రీ శ్రీ సంగీతము విజయ భాస్కర్
స్టూడియో ఫిలిమ్‌సెంటర్ మద్రాస్
దర్శకత్వం బాబూభాయ్‌మిస్త్రీ
దీపక్ మహల్ చిత్ర
హైదరాబాద్. సికింద్రాబాద్.
మార్కండేయ - వరంగల్
(పూర్ణా వారి విడుదల)

Edited Printed Published by N. Narotham Reddy M A for the Golkonda Publications Ltd at the Golkonda Press Hyderabad-